

నేటిధాత్రి®

నిజాన్ని అన్వేషించి నిజాన్ని నిలబెడుతూ

22ND ANNIVERSARY వసంతాల ఆత్మగౌరవం 2004-2026

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

TQRCG


బుధవారం 11-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 196 రూ॥ 6.00


పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చిన అగ్రో కెమికల్ కంపెనీలు!? ఎపిసోడ్-1

ఆర్గానిక్ మందుల పేరుతో మోసాలు?









బయో కెమికల్స్ రైతులకు అమ్మాలంటే "ఓ ఫామ్"(నో అబ్జెక్షన్) ఉండాలి



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- అమాయకులైన రైతులను మోసం చేస్తున్న కంపెనీలు?
- గుర్తింపు లేని వందల కొద్దీ కంపెనీలు?
- గ్రామాల మీద పడి వ్యాపారం సాగిస్తున్నారు?
- ఒక్కో కంపెనీ వందల కోట్ల వ్యాపార సామ్రాజ్యం నిర్మించుకుంటున్నారు?
- అడుగడుగునా రైతులు అన్యాయమై పోతున్నారు?
- ఒక్క తెలంగాణ లోనే "వేల కోట్ల" వ్యాపారం సాగిస్తున్నారు?
- ప్రభుత్వం నుంచి ఇలాంటి అనుమతులు లేని కంపెనీలు వందల కొద్దీ వున్నాయి?
- రైతులకు మేలు చేస్తున్నామని ఊదర గొడుతున్నారు? రకరకాల ప్రకటనలతో రైతాంగాన్ని మోసం చేస్తున్నారు?
- ప్రభుత్వం కళ్లు గప్పి నేర పూరిత వ్యాపారం సాగిస్తున్నారు?
- బయోస్ కేమికల్స్ వ్యాపారానికి అవసరమైన అనుమతులు లేకుండానే వ్యాపారం సాగిస్తున్నారు!
- మార్కెటింగ్ లైసెన్స్ వుండాలి! అంతే కాకుండా అగ్రికల్చర్ కమిషనర్ నుంచి అనుమతులు పొందాలి.
- ఇవన్నీ ఏమీ లేకుండానే కొన్ని వందల ఆగ్రో కెమికల్ కంపెనీలు పుట్టుకొచ్చాయి?
- కొంత మంది అధికారులు ఇలాంటి కంపెనీలకు సహకరిస్తున్నారు?
- ఆయా కంపెనీలు వున్న ఏరియాలోపోస్టింగ్ కోసం అగ్రికల్చర్ అధికారులు కోట్లు ఖర్చు పెడుతున్నారు?
- ఆగ్రో కెమికల్ ప్రోడక్ట్స్ అమ్మకాల అనుమతుల కోసం లక్షలు వసూలు చేస్తున్నారు?
- ఆగ్రో కెమికల్స్ పేరుతో సాగిస్తున్న అక్రమ వ్యాపారాలకు అధికారులు సహరిస్తున్నారు?
- వ్యవసాయ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు?
- అధికారులు, కంపెనీలు కలిసి రైతులను నిండా ముంచుతున్నారు?
- అలా రైతులను మోసం చేస్తున్న కంపెనీలపై అనేక పిర్యాదులున్నాయి?

ఇలాంటి డొల్ల కంపెనీలు అనేకం ఉన్నాయి వాటి మోసాలు వరుసగా మీ "నేటిధాత్రి"లో

అవెంటో ఆగ్రో కెమికల్స్ వారి "ఏవీ గోల్డ్" ప్రోడక్ట్ పై అనేక ఫిర్యాదులు? ఎపిసోడ్-2

హైదరాబాద్, నేటిధాత్రి:

మట్టిలో బంగారం తీయడం వ్యాపారం. మట్టినే బంగారం చేశామని చెప్పడం మోసం. దుర్మార్గం. సరిగ్గా కొందరు ఇలాంటి ఫార్ములాను ఫాలో అవుతూ వ్యవస్థలను ముంచేస్తున్నారు.నమ్మకాలను తుంచేస్తున్నారు. వ్యాపారం పేరుతో దగా చేస్తున్నారు. నేలను నమ్ముకున్నరైతులకు కుచ్చుటోపీ పెడుతున్నారు. రైతులను అన్యాయం చేస్తున్నారు. ప్రభుత్వం కళ్లుగప్పి కోట్లు సంపాదిస్తున్నారు. కోట్లు పెట్టుబడి పెట్టినట్లు చూపించి, అంతకు పది రెట్లు సంపాదిస్తున్నారు. ప్రభుత్వానికి పంగనామాలు పెడుతున్నారు. నేల సారం పెంచేందుకు, భూసారం పంచుతున్నామన్న భ్రమలు కల్పించి, అగ్రో కెమికల్ కంపనీలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని బురిడీ కొట్టిస్తున్నారు. పుట్టగొడుగుల్లా కంపనీలను ఏర్పాటు చేస్తున్నారు. రైతులను నమ్మించి అగ్రో కెమికల్స్ అంటగడుతున్నారు. వాటి వల్ల రైతుకు ఎంత లాభం జరగుతుందో లేదో కాని, వ్యాపారులకు కాసుల పంట పండిస్తోంది. అధికారులకు కూడా కోట్లు కూడబెట్టుకునేలా చేస్తోంది. పైకి చిన్నదిగా కనిపిస్తూ, రైతులకు మేలు చేసేదిలా వినిపిస్తూ సమాజాన్ని దోచుకుంటున్న వ్యాపారం కొంత మంది సాగిస్తున్నారు. ఒక్క తెలంగాణలోనే వేల కోట్ల రూపాయల అగ్రోకెమికల్ కంపనీల వ్యాపారం రైతు కేంద్రంగా సాగుతోంది. అటు అమాయకులైన రైతులను మోసం చేస్తున్నారు. ఇటు జిఎస్టీ ఎగ్గొడుతూ ప్రభుత్వాన్ని నిండా ముంచేస్తూ, ఒక్కొ కంపనీ వందల కోట్ల వ్యాపారం సాగిస్తోంది. ఒక రకంగా చెప్పాలంటే మట్టి లాంటి భూసారాన్ని తయారు చేస్తున్న కంపనీలు పుట్టగొడుగుల్లా ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణలోనే కొన్ని వందల కంపనీలు ఏర్పాటు చేశారు. రైతుల నెత్తిమీద వ్యాపారం సాగిస్తున్నారు. తాము తయారు చేసిన బయోస్ కెమికల్స్ వల్ల రైతులకు అనేక రెట్లు మేలు జరుగుతుందని చెప్పుకుంటున్నారు. రకరకాల ప్రకటనలు తయారు చేసి, రైతులను ఆకర్షిస్తున్నారు. పెద్దఎత్తున వ్యాపారం సాగిస్తున్నారు. రాత్రికి రాత్రి రైతుకు మేలు జరుగుతుందని గొప్పలు ప్రచారం సాగిస్తున్నారు. ఇంత వరకు ఒకే..కాని నిజానికి ఆ కంపనీలు తయారు చేసిన ట్లు చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్న బయో ఉత్పత్తులలో నాణ్యత ఎంత? నిజమెంత? దాన్ని నిర్ధారించింది ఎవరు? దానికి భరోసా ఇచ్చే వారు ఎవరు? ఇలా వందల కంపనీల పేరుతో మార్కెట్‌ను ముంచేస్తున్న బయో కెమికల్ కంపనీలలో ప్రభుత్వ ఆమోదం పొందినవి కొన్ని మాత్రమే వున్నాయి. కాని మనకు మార్కెట్‌లో కనిపించే రకరకాల బయోస్ కెమికల్ కంపనీలు, అధికారులతో కుమ్మక్కై మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. వాటిని నియంత్రించాల్సిన అదికారులు కళ్లు మూసుకుంటున్నారు. ఆ అక్రమ వ్యాపారానికి అండగా నిలుస్తున్నారు. పైగా ఈ అగ్రో కెమికల్స్ కంపనీలు తయారు చేసే ఎరువుల్లాంటి ఉత్పత్తులను మార్కెట్ మీదకు వదిలేస్తున్నారు. ఆ కంపనీల నుంచి మార్కెట్‌లోకి విడుదలైన కొన్ని అగ్రోస్ కెమికల్స్‌కు ఎలాంటి ఓ ఫామ్ అనుమతులు లేవు? అయినా ఇష్టారాజ్యంగా అలంటి కంపనీల ఉత్పత్తులు మార్కెట్‌లో విరివిగా లభిస్తున్నాయి. నేరుగా రైతులను ఆశ్రయిస్తూ వారిని బురిడీ కొట్టిస్తున్నాయి. ఈ కంపనీలలో చాలా వాటికి మార్కెట్ లైసెన్సులు కూడా లేవు అనేది వెలుగులోకి వస్తోంది. నిజానికి ఈ కంపనీల ఉత్పత్తులు మార్కెట్ చేయడానికి అవసరమైన అనుమతులు తప్పని సరి. అగ్రికల్చర్ కమీషనర్, అసిస్టెంట్ అగ్రికల్చర్ కమీషనర్ స్థాయి అదికారుల నుంచి ఆమోద ముద్ర వుండాలి. కాని చాలా కంపనీలకు అవేవీ వుండవు. కాని కొన్ని వందల కంపనీలున్నాయి. చౌటుప్పల్ సమీపంలో ఆ కంపనీల గోడౌన్లు అనేకం వున్నాయి. నిజానికి ఇలాంటి కంపనీ ఉత్పత్తుల మీద ప్రభుత్వానికి కనీసం 20శాతం జిఎస్టీ అమలు జరుగుతుంది. కాని ఐదు శాతం కూడా జిఎస్టీ చెల్లించకుండా జీరో వ్యాపారం ఈ కంపనీలు చేస్తున్నాయి. ప్రభుత్వాన్ని నిండా ముంచేస్తున్నారు. రైతులను ధగా చేస్తున్నాయి. ఈ కంపనీల ఉత్పత్తులు ఎక్కడైతే నిలువ వుండే ప్రాంతాల్లో , కంపనీలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో అగ్రికల్చర్ అదికారులుగా పనిచేసేందకు ఉద్యోగులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. పోటీ పడి మరి ఆ ప్రాంతాలను ఎంచుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో పోస్టింగ్‌ల కోసం అగ్రికల్చర్ ఆఫీసర్లు సుమారు ఐదు కోట్లు ఖర్చు చేసి మరీ పోస్టింగులు వేయించుకుంటున్నారని సమాచారం. ఆ తర్వాత ఈ కంపనీల నుంచి పెద్దఎత్తున ముడుపులు తీసుకంటున్నారని తెలుస్తోంది. అటు ప్రభుత్వానికి నష్టం చేస్తూ, ఇటు రైతులను నిండా ముంచేస్తూ సాగిస్తున్న ఈ అక్రమ వ్యాపారాల మూలంగా కంపనీలు వేల ఏటా వేల కోట్లు సంపాదిస్తున్నారు. ఈ కంపనీలు కనీసం మర్కెటింగ్ లైసెన్సులు కూడా తీసుకోకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. అలా మోసం చేస్తున్న కొన్ని కంపనీలపై నేరుగా రైతులు కూడా పిర్యాధులు చేసిన సందర్భాలున్నాయి. నేరుగా రైతులే వ్యవసాయ శాఖకు వాట్సాప్‌ల ద్వారా పిర్యాధులు అందించారు. కాని అదికారులు కదిలింది లేదు. ఆయా కంపనీల మీద చర్యలు తీసుకున్నది లేదు. వ్యాపారుల మీద కేసులు నమోదు చేసింది లేదు. రైతు చట్టాలను ఖచ్చితంగా అమలు చేస్తే కొన్ని బోగస్ అగ్రో కెమికల్ కంపనీల పెద్దలు జైలుకు వెళ్లాల్సి వస్తుంది. పిడి ఆక్టుకు గురి కావాల్సి వస్తుందని తెలుస్తోంది. అయినా అదికారులు కదలడం లేదు. రైతులకు ఏ మాత్రం మేలు జరగని ఉత్పత్తులను ఆపుతున్నది లేదు. ఆ కంపనీలను సీజ్ చేస్తుంది లేదు. ఎంతో బహిరంగంగానే వాటిని మార్కెట్ లైసెన్సులు లేన్నా విచ్చలవడి అమ్మకాలు సాగిస్తున్నారు. రైతుల నెత్తిన కుచ్చుటోపి పెడుతున్నారు. ఒకప్పుడు పురుగు మందుల ప్రకటనలు చూసి రైతులు ఎలా కొనుగోలు చేసేవారో ఇప్పుడు ఆర్గానిక్ ఉత్పత్తుల పేరుతో ఆర్గానిక్ కెమికల్స్‌ను అలాగే ఎగబడికొంటున్నారు. ఆయా కంపనీలు రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. కొంత మంది అధికారులు స్వార్థం కోసం ఆయా కంపనీల ఉత్పత్తులకు అనుమతులు ఇస్తున్నారు. అదికారుల అండ చూసుకొని కొన్ని కంపనీలు జిఎస్టీలు ఎగ్గొడుతూ, ఇతర అనుమతులు లేకుండానే ఇష్టాను సారి వారి ఉత్పత్తులు అమ్ముకుంటున్నారు. సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వానికి కొన్ని వందలకోట్లు ఎగ్గొడుతున్నారు. అటు అదికారులు, ఇటు కంపనీలు కలిసి, రైతులను ఆగం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని నిండా ముంచేస్తున్నారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలకు అడ్డు కట్ట వేయాలంటే ఈడి లాంటి సంస్థలు రంగంలోకి దిగితే వారి బండారమంతా బైట పడుతుందని రైతులు కోరుతున్నారు. అందులో భాగంగా ఏవి గోల్డ్ 99 యూనిట్స్ అనే కంపనీ మీద చిట్టి రాములు అనే రైతు ప్రభుత్వ వ్యవసాయ అదికారులకు పిర్యాధు చేశారు. రైతులకు న్యాయం చేయాలని ఆ పిర్యాదులో కోరారు. ఏవి గోల్డ్ 9 యూనిట్స్ అమ్మకాల మీద దర్యాప్తు జరిపించాలని ఆ రైతు తన పిర్యాధులో కోరారు.

ఆ కంపనీకి చెందిన ఉత్పత్తులను అమ్మకాలు సాగిస్తున్న డీలర్ల మీద పిడీ యాక్ట్‌ను అమలు చేయాలని సామాన్యరైతులు కోరుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా సాగిస్తున్న ఈ అక్రమ వ్యాపారాల మీద అదికారులు ఉక్కుపాదం మోపాలని రైతులు కోరుతున్నారు. వెంటనే వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, రైతులకు మేలు చేయాలని కోరుతున్నారు. ఏవి గోల్డ్ 9 యూనిట్స్‌అగ్రో కెమికల్స్ కంపనీల ఉత్పత్తులను వెంటనే బ్యాన్ చేయాలని రైతులు కోరుతున్నారు.



నేటిధాత్రి®

నిబద్ధతతో కూడిన వార్తల కోసం

22 ND ANNIVERSARY వసంతాల అక్షరోదయం 2004-2026

తెలుగు వార్త పత్రిక



బుధవారం 11-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 196 రూ॥ 6.00

సాగునీటి జలసిరి



మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు

లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్



పామ్ ఆయిల్ ఫ్యాక్టరీతో పారిశ్రామిక వైభవం

హకీంపేట ఇండస్ట్రియల్ ఎక్స్‌పో



పెట్టుబడులు-ఉపాధి అవకాశాలకు కొత్త వేదిక

రెండో రేడియల్ రోడ్డు



హైదరాబాద్-కొడంగల్ కనెక్టివిటీకి భారీ ఊతం

వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్



కొడంగల్ మీదుగా రైలు అనుసంధానం

యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్



250 ఎకరాల్లో అంతర్జాతీయ విద్యా సదుపాయాలు

కొడంగల్ వేదికగా తెలంగాణ సరికొత్త వికాసం




రూ.9,100 కోట్ల మొగా ప్లాన్

రూపు మారుతున్న సరిహద్దు సీమ

- పాలమూరు గడ్డపై నవశకం
- వలసల కరవు నుంచి పారిశ్రామిక వైభవానికి...
- సాగునీటి జలసిరి
- హకీంపేట ఎక్స్‌పో పెట్టుబడుల జోరు
- అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నవెనుకబడిన ప్రాంతం

440 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

పర్యాటక-ఆధ్యాత్మిక రంగం



మద్దూర్, అనంతగిరి ప్రాంతాలకు కొత్త ఊపు





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

హైదరాబాద్, నేటిధాత్రి:

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు ప్రతిష్టాత్మక పర్యటన చేపట్టారు. నియోజకవర్గ రూపురేఖలను మార్చే లక్ష్యంతో ప్రభుత్వం మొత్తం రూ. 9,053.48 కోట్ల (సుమారు రూ. 9,100 కోట్లు) భారీ అంచనా వ్యయంతో కూడిన 13 కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణలు చేసింది. అదేవిధంగా రూ. 46.08 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తయిన 10 నూతన ప్రభుత్వ భవనాలను సీఎం ప్రారంభించారు. ఒకే నియోజకవర్గానికి ఇంత భారీ స్థాయి లో నిధులు కేటాయించడం వెనుక బలమైన కారణాలున్నాయి. కొడంగల్, వికారాబాద్ ప్రాంతాలు దశాబ్దాలుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర వెనుకబాటుతనానికి గురయ్యాయి. తాజా కేటాయింపుల్లో ప్రధానంగా మహబూబ్‌నగర్ – చౌటకూర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-167ఎన్) విస్తరణకు పెద్దపీట వేశారు. ఈ రహదారి అభివృద్ధి చెందితే, కర్ణాటక సరిహద్దు ప్రాం తాలకు కనెక్టివిటీ పెరిగి, వ్యాపార లావాదేవీలు పుంజుకుంటాయి. కొడంగల్ పరిధిలో ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక జోన్లు, విద్యా సంస్థల హబ్ ద్వారా స్థానిక యువతకు వలసల కష్టాలు తప్పే అవకాశం ఉంది. ఈ నియోజకవర్గానికి కేటాయించిన రూ. 9,100 కోట్ల పనుల్లో సింహ భాగం నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకానికే ఖర్చు చేయనున్నారు. కృష్ణా నది జలాలను ఈ ఎత్తిపోతల ద్వారా తరలించి, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం దీని లక్ష్యం. ఒకవేళ ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తయితే, దక్షిణ తెలంగాణలో వ్యవసాయ రంగం రూపురేఖలు మారిపోతాయి. వలసల జిల్లాగా పేరుపడ్డ పాలమూరు.. హరిత విప్లవానికి వేదికవు తుంది. మొత్తం అభివృద్ధి పనుల్లో రూ. 4350 కోట్లు సాగునీటి (ఎత్తిపోతల) పథకాలకు, రోడ్లు, జాతీయ రహదారుల విస్తరణకు రూ. 2800 కోట్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాలకు రూ. 1200 కోట్లు, ఇతర గ్రామీణాభివృద్ధి పనులకు ముఖ్యంగా తాగునీరు, పంచాయతీ రోడ్లకోసం రూ. 778కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనున్నది. కొడంగల్ అభివృద్ధి పనులు కేవలం ఒక నియోజకవర్గానికి పరిమితమైనవి కావు. ఇది అటు కర్ణాటక, ఇటు హైదరాబాద్ నగరానికి మధ్య ఉన్న అనుసంధాన ప్రాంతం కాబట్టి, ఇక్కడ మౌలిక వసతులు పెరిగితే అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు లాభదాయకమే. అయితే, ముఖ్యమంత్రి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, నిధుల విడుదలను వేగవంతం చేసి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసినప్పుడే ఈ 'మెగా ప్లాన్' విజ యవంతం అవుతుంది.

వెనుకబడిన ప్రాంతానికి పారిశ్రామిక ఊతం

దశాబ్దాలుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుత వికారాబాద్, నారాయణపేట ప్రాంతాలు) అనగానే అందరికీ గుర్తొచ్చేది పాలమూరు వలసలు. సాగునీరు లేక, స్థానికంగా ఉపాధి దొరకక ఇక్కడి యువత ముంబై, పూణే, హైదరాబాద్ వంటి నగరాలకు కూలీలుగా వలస వెళ్లడం ఒక నిరంతర శోకం. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో భాగంగా ప్రకటించిన పారిశ్రామిక వ్యూహం ఈ ప్రాంత రూపురేఖలను మార్చబోతోందనే విశ్లేషణలు వ్యక్తమవుతు న్నాయి. ఈ పారిశ్రామిక ఊతంలో అత్యంత కీలకమైన మైలురాయి లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్. వెనుకబడిన ఈ గ్రామీణ ప్రాంతాన్ని ఒక పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం గట్టి పునాది వేసింది. ఈ కారిడార్‌లో రూ. 81 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఎకో-పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి సీఎం శంకుస్థాపన చేశారు. ఇది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు, ఈ ప్రాంతంలో ప్రత్యామ్నాయ పంటలుగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఇదొక నమ్మకమైన మార్కెట్‌గా మారనుంది. పరిశ్రమల స్థాపన ద్వారా వేలాది మంది స్థానిక యువతకు పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. ఫలితంగా ముంబై వలసలు గణనీయంగా తగ్గుతాయని అంచనా. గతంలో పరిశ్రమలన్నీ కేవలం హైదరాబాద్ చుట్టుపక్కల (బాలానగర్, జీడిమెట్ల, పటాన్‌చెరు) లేదా ఓఆర్ఆర్ పరిధులకే పరిమితమయ్యేవి. కానీ, ప్రభుత్వం ఇటీవల తెచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ (హెచ్ఐఎల్‌టీపీ) ప్రకారం నగర పరిధిలోని కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలించి, ద్వితీయ శ్రేణి (టైర్2, టైర్-3) జి ల్లాల్లో ప్రాంతీయ పారిశ్రామికీకరణను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొడంగల్, వికారాబాద్ లాంటి వెనుకబడిన ప్రాంతాలకు ఈ తరహా పారిశ్రామిక ఊతం లభించడం సమగ్ర ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తుంది. అయితే, భూసేకరణ వివాదాలు లేకుండా చూడటం, స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్య శిక్షణ అందించడంపైనే ఈ మెగా ప్లాన్ విజయం ఆధారపడి ఉంటుంది.

లగచర్ల ఇండిస్ట్రియల్ కారిడార్

ఈ పారిశ్రామిక జోన్ కేవలం ఫ్యాక్టరీలకే పరిమితం కాకుండా విద్య, వైద్యం, ఉపాధి రంగాల సమ్మేళనంగా మారుతోంది. ఈ కారిడార్‌లోనే రూ. 81 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న భారీ పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక రైతులు సంప్రదాయ పంటల నుంచి లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లేందుకు ఇది ఊతం ఇవ్వనుంది. కాలుష్య రహిత పరిశ్రమలను ఆకర్షించేందుకు గాను టెక్స్‌టైల్ (దుస్తుల తయారీ), ఎంఎస్ఎంఈలు మరియు ప్యాకేజింగ్ యూనిట్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ 'భవ్య' స్కీమ్ కింద 419 ఎకరాలు, బిర్లా గ్రూప్‌నకు 66 ఎకరాల భూమిని పారిశ్రామికాభివృద్ధి కోసం కేటాయించారు. ఈ కారిడార్ పరిధిలోనే 250 ఎకరాల్లో మెగా ఎడ్యుకేషన్ హబ్, 440 పడకల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. వికారా బాద్-కృష్ణా రైల్వేలైన్ ను లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్, కొడంగల్ మీదుగా వెళ్లేలా ఈ రైల్వే లైన్ అలైన్‌మెంట్‌ను మార్చారు. రూ. 2,784 కోట్ల వ్యయంతో సాగే ఈ రైల్వే ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో గోవా మరియు కర్ణాటక పోర్టులకు కనెక్టివిటీ మరింత సులువవుతుంది.

హకీంపేట 'ఇండస్ట్రియల్ ఎక్స్‌పో'

తెలంగాణ పారిశ్రామిక పటంలో సరికొత్త అధ్యాయం లిఖిస్తూ వికారాబాద్

మిగతా 10వ పేజీలో

- విద్య, పారిశ్రామిక, ఆధ్యాత్మిక రంగాల త్రివేణీ సంగమం
- యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్'తో సామాజిక విప్లవం
- వికారాబాద్ – కృష్ణా రైల్వే లైన్ మార్పు

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





22ND ANNIVERSARY

నేటిధాత్రి®

నిజాన్ని నిర్భయంగా నిక్కచ్చిగా

తెలుగు వార్త పత్రిక



బుధవారం 11-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 196 రూ॥ 6.00





Kodangal: The Epicenter of Telangana's New Development

A Mega Plan Worth 9,100 Crore



- A Border Region in Transformation
- A New Era for the Palamuru Land
- From a History of Migration and Scarcity to Industrial Prosperity
- The Gift of Irrigation Water
- An Investment Surge at the Hakeempet Expo
- A Confluence of Education, Industry, and Spirituality
- A Social Revolution Through the 'Young India Education Hub'
- Realignment of the Vikarabad–Krishna Railway Line



- A Once-Backward Region Racing Toward Development

NetiDhathri , Hyderabad :
Chief Minister Enumula Revanth Reddy undertook a high-profile three-day visit—from November 7 to 9—to his home constituency, Kodangal. With the goal of reshaping the constituency, the government laid foundation stones and unveiled plaques for 13 key development projects, with a total estimated cost of ¹ 9,053.48 crore (approximately ¹ 9,100 crore). Additionally, the Chief Minister inaugurated 10 new government buildings, completed at a cost of ¹ 46.08 crore. There are compelling reasons behind the allocation of such substantial funds to a single constituency: for decades, the Kodangal and Vikarabad regions had suffered from severe underdevelopment within the erstwhile Mahabubnagar district. The latest allocations prioritize the expansion of the Mahabubnagar–Choutakur National Highway (NH-167N). Developing this road will enhance connectivity to the regions bordering Karnataka and boost commercial activity. Furthermore, the establishment of industrial zones and a hub for educational institutions in the Kodangal area is expected to spare local youth from the hardships associated with migration. A significant portion of the ¹ 9,100 crore allocated to this constituency will be directed toward the Narayanpet–Kodangal lift irrigation scheme. The objective is to divert water from the Krishna River through this system to provide irrigation for hundreds of thousands of acres. If completed on schedule, this project could transform the agricultural landscape of southern Telangana; the Palamuru region—long known for the migration of its people—could instead become a hub for a "green revolution." Of the total development expenditure, ¹ 4,350 crore is earmarked for irrigation (lift schemes), ¹ 2,800 crore for the expansion of roads and national highways, ¹ 1,200 crore for educational and healthcare infrastructure, and ¹ 778 crore for other rural development initiatives, including the provision of drinking water and the construction of panchayat roads. The development projects in Kodangal are not limited in scope to just a single constituency. As this area serves as a connecting link between Karnataka and the city of Hyderabad, developing its infrastructure would be beneficial to the state's economy. However, this 'mega plan' will only succeed if the Chief Minister moves beyond mere announcements—by accelerating the release of funds and ensuring that projects are completed within the stipulated deadlines.

Industrial Boost for a Backward Region

For decades, the undivided Mahabubnagar district—which now encompasses areas like Vikarabad and Narayanpet—was synonymous with the migration of its people, a phenomenon often referred to as "Palamuru migrations." Due to a lack of irrigation and local employment opportunities, the youth here were frequently compelled to migrate to cities like Mumbai, Pune, and Hyderabad to work as laborers—a persistent tragedy for the region. However, the industrial strategy announced by Chief Minister Revanth Reddy during his visit to Kodangal is expected to transform the landscape of this area. A pivotal milestone in this industrial push is the Lagacharla Industrial Corridor; the government has laid a solid foundation to convert this underdeveloped rural region into an industrial hub. The Chief Minister laid the foundation stone for an eco-friendly palm oil processing factory, with an estimated cost of ¹ 81 crore, within this corridor. This facility will serve as more than just an industrial unit; it will provide a reliable market for local farmers who have taken up oil palm cultivation as an alternative crop. The establishment of such industries is set to generate both direct and indirect employment for thousands of local youth, which is expected to lead to a significant decline in migration to cities like Mumbai. In the past, industrial development was largely confined to the vicinity of Hyderabad—such as Balanagar, Jeedimetla, and Patancheru—or areas along the Outer Ring Road (ORR). However, under the recently introduced Hyderabad Industrial Land Transformation Policy (HILTP), the government aims to relocate polluting industries from within the city to Tier-2 and Tier-3 districts, thereby promoting regional industrialization. Providing such an industrial boost to underdeveloped areas like Kodangal and Vikarabad will contribute to comprehensive regional development. Ultimately, the success of this mega-plan will depend on ensuring that land acquisition proceeds without disputes and that local youth are provided with skill training tailored to the requirements of these industries.

Lagacharla Industrial Corridor

This industrial zone is evolving into an integrated hub, encompassing not just factories, but also sectors like education, healthcare, and employment. Chief Minister Revanth Reddy laid the foundation stone for a large-scale palm oil processing plant within this corridor, with an estimated cost of ¹ 81 crore. This initiative is expected to encourage local farmers to shift from traditional crops to the more profitable cultivation of oil palm. To attract non-polluting industries, the focus is being placed on sectors such as textiles (garment manufacturing), MSMEs, and packaging units. For industrial development, 419 acres have been allocated under the Central Government's 'Bhavya' scheme, and 66 acres have been allotted to the Birla Group. Within the same corridor, construction is progressing rapidly on a mega education hub spanning 250 acres and a 440-bed super-specialty hospital. Furthermore, the alignment of the Vikarabad–Krishna railway line has been modified to pass through the Lagacharla Industrial Corridor and Kodangal. This railway project, being developed at a cost of ¹ 2,784 crore, will significantly improve future connectivity to ports in Goa and Karnataka.

'Industrial **Expo' at Hakeempet**

Marking a new chapter in Telangana's industrial landscape, a mega 'Rythu Mela' (Farmers' Fair) and Industrial Expo has been launched with great grandeur, spanning approximately 100 acres on the border of Hakeempet and Polepalli in Dudyala Mandal, Vikarabad district. Chief Minister Enumula Revanth Reddy inaugurated this mega expo as part of his three-day visit to the Kodangal constituency. More than just an event, this exhibition serves as a strategic platform designed to attract entrepreneurs from across the country, drawing their attention to the industrial potential within the underdeveloped Palamuru and Vikarabad regions. A key highlight of the expo was a special meeting between Chief Minister Revanth Reddy, prominent industrialists, and leading economists. The discussion focused on the prospects for establishing industries in the areas surrounding Kodangal, which lie in close proximity to Hyderabad. Industry stalwarts presented their plans to the Chief Minister, outlining strategies to promote MSMEs, agro-based industries, and food processing units by leveraging local resources. Industrialists, progressive farmers, and agricultural scientists gathered on this platform to discuss the cultivation of alternative industrial crops. Notably, this mega industrial exhibition was organized on the premises of the prestigious 'Young India Education Hub' in Hakimpet. A long-term plan has been devised to integrate industrial requirements with the education hub, ensuring that local youth can gain access to both employment opportunities and skill training within these industries alongside their formal education. The effort to attract entrepreneurs through the Hakimpet Expo is linked to the government's ambitious 849.6-acre multipurpose industrial park project. Planned by the Telangana Industrial Infrastructure Corporation (TGIIC), this expansive industrial park encompasses the villages of Hakimpet, Polepalli, and Lagacharla in Dudyala mandal. Within this complex, the foundation stone will be laid for an eco-friendly palm oil factory, with an estimated construction cost of ¹ 81 crore. Furthermore, as part of this initiative, work on the second radial road—a project costing ¹ 5,060 crore—is being accelerated to resolve logistical and transportation challenges for the industries. Entrepreneurs have shown great enthusiasm for securing plots in the 849.6-acre multipurpose industrial park planned for the Hakimpet, Polepalli, and Lagacharla areas of Dudyala mandal. It is estimated that the park could attract an initial investment of approximately ¹ 2,500 crore, with industries such as automobile components, ceramics, AAC brick manufacturing, textiles, and steel re-rolling expected to be established. To facilitate this, the Telangana Industrial Infrastructure Corporation (TGIIC) has initially allocated ¹ 210 crore for the development of roads, electricity, and water supply infrastructure. Furthermore, due to its proximity to Hyderabad and the sanctioning of a major ¹ 5,060 crore radial road connectivity project, the site is attracting interest from non-polluting pharma formulation and bulk drug packaging units, which are expected to bring in an additional investment of around ¹ 1,000 crore. The Hakimpet Industrial Expo is more than just a three-day exhibition; it serves as a new catalyst to drive economic growth in the underdeveloped districts of Vikarabad and Narayanpet. While investments were previously concentrated within Hyderabad's IT corridor, the government is now making a concerted effort to steer industrial development toward the rural heartland. This industrial initiative will achieve complete success only when farmers are made partners in the land acquisition process for Lagacharla and Hakeempet, and the share of jobs allocated to the local population is increased.

Second Radial Road

This greenfield expressway is more than just a road; it serves as a vital link connecting Hyderabad's Outer Ring Road (ORR) with the proposed Regional Ring Road (RRR). The road begins near Budvel/ Kotwalguda—close to Exit 17 of the Hyderabad ORR—and terminates at Nacharam, within the Kodangal constituency near the border of Vikarabad and Narayanpet districts, where it joins National Highway 167N (NH-167N). Spanning 81.15 kilometers, the project is designed as a four-lane corridor with a 75-meter right-of-way. A unique feature of its design is the allocation of sufficient space in the median to accommodate the future expansion of a metro rail corridor. The construction of this second radial road is set to accelerate economic growth across the Ranga Reddy, Vikarabad, and Narayanpet districts. It will provide a direct connection between the Shamshabad airport belt and the industrial zones of Shabad and Chandanvelly, allowing freight traffic to reach the ORR directly without needing to enter the city. This will serve as a vital transport lifeline for areas such as Shabad, Chevella, Parigi, Kosgi, and Kodangal—regions that have lacked adequate transport infrastructure until now. With satellite townships and logistics parks planned along this corridor, the demand for land in these areas is expected to surge significantly. The road will function as an alternative expressway for heavy vehicles traveling from Hyderabad toward the Karnataka border. Furthermore, this second radial road will act as a backbone for the government's vision of transforming the Kodangal region into an industrial hub. The project is targeted for completion within an 18-month timeframe.

Makthal–Narayanpet–Kodangal Lift Irrigation Scheme

The Makthal–Narayanpet–Kodangal Lift Irrigation Scheme (MNKLIS), proposed with the objective of bringing prosperity and greenery to the upland (rain-fed) areas in the western part of the undivided Mahabubnagar district, has now emerged as a high-priority irrigation project in Southern Telangana. The government is advancing this highly prestigious project with the objective of providing irrigation water to 1.30 lakh acres—spanning the drought-prone constituencies of Makthal, Narayanpet, and Kodangal—while also supplying drinking water to hundreds of villages. The primary engineering challenge of this project lies in diverting surplus water from the Krishna River—via the Rajiv Bhima Project link (Bhutpur Reservoir)—and lifting it to the high-altitude upland regions of Kodangal and Narayanpet. This massive lift-irrigation process is powered by four large vertical Francis turbine pumps. Through this project, balancing reservoirs will be established at approximately seven locations across the undivided Mahabubnagar district, facilitating irrigation for one lakh acres across the mandals of Makthal, Narayanpet, Dhanwada, Damaragidda, Utkoor, Kosgi, Maddur, and Bommaraspet. For the farmers of the Narayanpet and Kodangal regions—who, for decades, were forced to migrate due to a lack of irrigation water—the Makthal-Narayanpet-Kodangal Lift Irrigation Scheme serves as a vital lifeline. The true realization of the Krishna River's bounty in the Palamuru region will only be achieved when the government ensures the availability of funds and completes the construction of the canals within the stipulated timeframe.



నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక



బుధవారం 11-11-2026 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 196 రూ॥ 6.00

వెయ్యి గ్రామాలు దాటిన భూ రీసర్వే!

416 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి

- భూ యజమానుల ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యం
- చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో వివాదానికి తావివ్వొద్దు
- భూదార్ కేటాయింపును వేగవంతం చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు



హైదరాబాద్, నేటిధాత్రి:

తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కీలక మైలురాయిని అధిగమించింది. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తికాగా, ఇప్పటివరకు 416 గ్రామాల్లో రీసర్వే పూర్తయింది. మిగిలిన గ్రామాల్లోనూ సర్వేను వేగవంతం చేస్తూనే పారదర్శకత, కచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

మంగళవారం సచివాలయంలో రెవెన్యూ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వే పురోగతిని మంత్రి సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, రైతుల నుంచి వస్తున్న అభిప్రాయాలు, సాంకేతిక అంశాలు, సర్వే సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులపై సుదీర్ఘంగా చర్చించారు. సర్వేలో పాల్గొంటున్న సిబ్బందితో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకున్నారు.

వెయ్యి గ్రామాల్లో రీసర్వే మైలురాయి..

రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో జిల్లాకు 70 గ్రామాల చొప్పున 2,720 గ్రామాలను ఎంపిక చేశారు. ఇందులో నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా చేర్చి రీసర్వే చేపట్టారు. ఇప్పటివరకు వెయ్యి గ్రామాల్లో సర్వే మైలురాయిని అధిగమించగా, 416 గ్రామాల్లో ప్రక్రియ పూర్తయినట్లు మంత్రి వెల్లడించారు. 125 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో సమగ్ర భూ సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.

రెవెన్యూ రికార్డుల ఆధారంగానే సర్వే..

గ్రామాల్లో రీసర్వే ప్రారంభించే ముందు సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. భూముల విస్తీర్ణం, యాజమాన్య హక్కులు, సరిహద్దుల వివరాలను సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతే క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలన్నారు. రికార్డుల్లోని వివరాలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించాలని స్పష్టం చేశారు.

భూదార్ కేటాయింపును వేగవంతం చేయాలి..

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రతి భూమికి ఆధార్ తరహాలో ప్రత్యేక గుర్తింపు కల్పించే భూదార్ నంబర్ల కేటాయింపును వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. భూముల విస్తీర్ణం, హక్కులు, సరిహద్దులకు సంబంధించి స్పష్టమైన రికార్డులు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో కొత్త భూ సమస్యలు ఉత్పన్నం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.

బుధవారం కలెక్టర్లతో ప్రత్యేక సమీక్ష..

భూ రీసర్వే పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సర్వే నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని మంత్రి నిర్ణయించారు. జిల్లా వారీగా పురోగతిని సమీక్షించి తదుపరి కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు.

ఈ సమీక్షలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ సెటిల్‌మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జాయింట్ డైరెక్టర్ ప్రసన్నలక్ష్మి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కాలేజీ క్యాంపస్‌లలో సినిమా ప్రమోషన్లకు చెక్!



- ప్రైవేట్ ఈవెంట్లు, వాణిజ్య కార్యక్రమాలపై నిషేధం దిశగా ప్రభుత్వంకసరత్తు
- విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత
- భారీ కార్యక్రమాలకు విద్యాశాఖ, పోలీసుల ముందస్తు అనుమతులు తప్పనిసరి చేసే యోచన
- విద్యా, క్రీడా కార్యక్రమాలకే క్యాంపస్‌లను పరిమితం చేసే ప్రతిపాదన

హైదరాబాద్, నేటిధాత్రి:

విద్యా సంస్థల క్యాంపస్‌లు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే కేంద్రాలుగా ఉండాల్సింది పోయి సినిమా ప్రచార కార్యక్రమాలు, వాణిజ్య ఈవెంట్లకు వేదికలుగా మారుతున్న తీరుపై ప్రభుత్వం దృష్టి సారించింది. విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించే విధంగా సినిమా ప్రమోషన్ల కోసం తరగతులు నిలిపివేయడం, సెలవులు ప్రకటించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తోంది. విద్యార్థుల భద్రతకు ముప్పు కలిగించే అనధికారిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని యోచిస్తోంది.

ప్రమోషన్ల కోసం తరగతులకు సెలవులపై అభ్యంతరం..

హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్‌లోని మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్సిటీలో అక్టోబర్ 30న సినిమా ప్రచార కార్యక్రమం కోసం తరగతులు, పరీక్షలను వాయిదా వేసి సెలవు ప్రకటించడంపై తెలంగాణ ఉన్నత విద్యామండలి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని యూనివర్సిటీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసింది. విద్యార్థి సంఘాల ఫిర్యాదుల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టింది.

ప్రమాదాల నేపథ్యంలో భద్రతపై ఆందోళన..

కాలేజీల్లో భారీ కార్యక్రమాల నిర్వహణ విద్యార్థుల భద్రతకు సవాలుగా మారుతోంది. మల్లారెడ్డి యూనివర్సిటీలో సినిమా ప్రచార కార్యక్రమం సందర్భంగా భారీ సౌండ్ బాక్సులు కూలి విద్యార్థులు గాయపడిన ఘటన, ఎంవీఎస్ఆర్ కళాశాలలో దాండియా కార్యక్రమం సందర్భంగా లైటింగ్ స్తంభం కూలి ఒక విద్యార్థిని మృతి చెందడం, పలువురు గాయపడటం వంటి ఘటనలు ఆందోళన కలిగించాయి. దీంతో క్యాంపస్‌లలో భారీ జనసమూహాలతో కూడిన కార్యక్రమాల నిర్వహణపై నియంత్రణ అవసరమనే అభిప్రాయం బలపడింది.

ప్రజలకు మెరుగైన సేవలందించేలా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దాలి : సీఎం రేవంత్‌రెడ్డి

డీఎస్పీలకు శిక్షణతో పాటు ప్రజాసేవ, బాధ్యతాయుత పాలనపై అవగాహన అవసరం

హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ)లో నిర్వహించిన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) 2025 రెండో బ్యాచ్ అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరయ్యారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అధికారులను ఈ సందర్భంగా అభినందించారు.

పోలీసు వ్యవస్థలో డీఎస్పీల పాత్ర అత్యంత కీలకమైనది. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, క్షేత్రస్థాయిలో పోలీసు యంత్రాంగం పనితీరును పర్యవేక్షించడం వంటి బాధ్యతలను వారు నిర్వర్తించాల్సి ఉంటుంది. ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకం పెరిగేలా అధికారులు తమ విధులను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది.

శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో సమర్థంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఈ కార్యక్రమం ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

ఈ కార్యక్రమం పోలీసు అధికారుల వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత పెంపొందించడంతో పాటు ప్రజా భద్రతకు సంబంధించిన బాధ్యతలను గుర్తుచేసే వేదికగా నిలిచింది.

కొత్త మార్గదర్శకాల రూపకల్పన..

విద్యా సంస్థల్లో నిర్వహించే భారీ కార్యక్రమాలకు ముందస్తు అనుమతులు, జననమూహా నియంత్రణ, వేదిక సామర్థ్యం, అగ్నిమాపక భద్రత, అత్యవసర వైద్య సదుపాయాలు వంటి అంశాలను తప్పనిసరి చేసే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. కార్యక్రమాల నిర్వహణలో పోలీసు, అగ్నిమాపక, వైద్య శాఖల సమన్వయం ఉండేలా నిబంధనలు రూపొందించే అంశం కూడా తెరపైకి వచ్చింది.

తెలంగాణ ఉన్నత విద్యామండలి రూపొందించిన ప్రతిపాదిత 'తెలంగాణ ఈవెంట్స్ ఫెసిలిటేషన్ అండ్ సేఫ్టీ' ముసాయిదాలో భద్రతా కమిటీల ఏర్పాటు, ప్రమాద అంచనా, కార్యక్రమాల నమోదు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే శిక్షణ, ఇతర శాఖల సమన్వయం వంటి అంశాలు ఉన్నట్లు సమాచారం.

విద్యార్థుల భవిష్యత్తే ప్రాధాన్యం..

విద్యార్థుల సమయాన్ని వాణిజ్య ప్రచారాలకు వినియోగించకుండా, విద్యా ప్రమాణాలు దెబ్బతినకుండా చూడాలన్నది ఈ ప్రతిపాదనల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు అవకాశం కల్పిస్తూనే విద్యార్థుల భద్రత, విద్యా క్యాలెండర్‌కు భంగం కలగకుండా నియంత్రణలు తీసుకురావాలని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

అయితే సినిమా ప్రమోషన్లపై రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ నిషేధం విధిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రస్తుతానికి నిర్ధారణ లేదు. ప్రతిపాదిత మార్గదర్శకాలు, ముసాయిదా నిబంధనలపై ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయం తర్వాతే స్పష్టత రానుంది.

బాయిలర్ల సర్టిఫికెట్ల గడువు మరో మూడు నెలలు పొడిగింపు!

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- జీవో నంబర్ 465 జారీ
- 100 టన్నులు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బాయిలర్లకు వర్తింపు
- విద్యుత్, చమురు, గ్యాస్, ఎరువుల పరిశ్రమలకు ఊరట
- భద్రతా ప్రమాణాలు, సాంకేతిక తనిఖీలు తప్పనిసరి

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలోని పారిశ్రామిక రంగానికి ఊరటనిస్తూ తెలంగాణ ప్రభుత్వం బాయిలర్ల సర్టిఫికెట్ల గడువును మరో మూడు నెలలు పొడిగించింది. ఈ మేరకు మంగళవారం జీవో నంబర్ 465 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరాపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో ఇంధన వినియోగాన్ని సమర్థంగా నిర్వహించేందుకు ఈ వెసులుబాటు కల్పించినట్లు వెల్లడించింది.

భారీ సామర్థ్యం ఉన్న బాయిలర్లకు వర్తింపు..

100 టన్నులు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం కలిగిన బాయిలర్లకు ఈ గడువు పొడిగింపు వర్తించనుంది. గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 2026 నవంబర్ 30 వరకు అమల్లో ఉండే నిబంధనలకు సంబంధించి, ఆరు నెలల్లో సర్టిఫికెట్ గడువు ముగియనున్న బాయిలర్లకు అదనంగా మూడు నెలల వెసులుబాటు కల్పించారు.

పలు పరిశ్రమలకు ప్రయోజనం..

ప్రభుత్వ తాజా నిర్ణయంతో విద్యుత్ కేంద్రాలు, చమురు, సహజ వాయువు పరిశ్రమలు, పెట్రోలియం రిఫైనరీలు, పెట్రోకెమికల్, ఎరువుల తయారీ పరిశ్రమలకు ప్రయోజనం కలగనుంది. బాయిలర్ల సర్టిఫికెట్ల పునరుద్ధరణకు సంబంధించి పరిశ్రమలకు అదనపు సమయం లభించనుంది. ఇంధన సరఫరా ఒత్తిళ్ల నేపథ్యంలో పారిశ్రామిక కార్యకలాపాలు నిరంతరాయంగా కొనసాగేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని భావిస్తున్నారు.

భద్రతా ప్రమాణాల్లో రాజీ లేదు..

సర్టిఫికెట్ల గడువు పొడిగించినప్పటికీ బాయిలర్ల భద్రత విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిర్దేశించిన భద్రతా ప్రమాణాలు పాటించడంతో పాటు అవసరమైన సాంకేతిక తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. పరిశ్రమల్లో ప్రమాదాలకు తావులేకుండా భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేసింది.



నెక్కొండ రోడ్ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం

- ఆరు నెలల్లోనే పట్టా భూముగా ప్రైవేట్ వ్యక్తికి మారిందా?
- ప్రభుత్వ భూములను కాపాడేదెవరు.. రక్షణ ఎలా: పట్టణ ప్రజల్లో ఆందోళన



మే నెలలో ప్రభుత్వ భూమేనని తేల్చిన రెవెన్యూ అధికారి

నర్సంపేట, నేటిధాత్రి.


నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డుకు ఒక సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వ్యక్తి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.గత మే నెలలో ప్రభుత్వ భూమేనని రెవెన్యూ ఉన్నతాధికారి తేల్చిచెప్పినప్పటికీ ఆరు నెలల్లోనే ప్రైవేట్ వ్యక్తులు అక్రమ కట్టడాలు చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నారు.నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటం పట్ల కొందరు భూ అక్రమదారుల చేతుల్లోకి కబ్జాకు గురైందని బాహాబాటంగా చెప్పుకుంటున్నారు.ప్రస్తుతం ఆ భూమి విలువ గజానికి సుమారు 40 వేలకు పైగానే పలుకుతుండడంతో కోట్ల రూపాయలు విలువగల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపణలు వినిపిస్తున్నారు.అలాగే అదే భూమిలో ఒక వ్యక్తి వేరే సర్వే నెంబర్ పేరుతో మున్సిపాలిటీలో ఇంటి పర్మిషన్ తీసుకొని ఇళ్లు నిర్మాణం చేస్తున్నట్లు సమాచారం.గతంలో ఇదే భూమి ప్రభుత్వ భూమి అని అలాగే ఒక ఆర్గనైజేషన్ నుండి సరెండర్ ఐనా వ్యక్తికి జీవనోపాధి కోసం ఇల్లు నిర్మించుకోవాడానికి కొంత భూమిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇవ్వగా ఆయన ఇళ్లు నిర్మాణం చేసుకుంటున్నట్లు తెలిసింది. ప్రభుత్వ భూమి అని తెలిసినప్పటికీ ఇళ్లు నిర్మాణం కోసం మున్సిపాలిటీ అధికారులు పర్మిషన్ ఎలా ఇస్తారు అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.ప్రస్తుతం ఒక వ్యక్తి గత రోడ్డుకు పరదాలు కట్టి ఆ భూమిలో నాలుగు రోజులుగా నిర్మాణ పనులు చేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడేదెవరు..

రక్షణ ఎలా: పట్టణ ప్రజల్లో ఆందోళన

నర్సంపేట మున్సిపాలిటీ జిల్లా స్థాయిలో అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పట్టణంలోని ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములు మాయమై పోతున్నాయని ఆరోపణలు చేస్తున్నారు.కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వ,అసైన్డ్ భూములను కబ్జా చేస్తున్నారని వాటిని కాపాడేదెవరు అని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఎఫ్ఎంజీ వైద్య విద్యార్థుల పట్ల పోలీసుల దౌర్జన్యం..



- 34వ రోజుకు చేరిన స్టైపెండ్ పోరాటం
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.29,792 చెల్లించాలని డిమాండ్
- ప్రస్తుతం రూ.5 వేలు మాత్రమే ఇస్తున్నారంటూ విద్యార్థుల ఆవేదన
- కోఠి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎదుట ఆందోళన
- నిరసనకారులను బలవంతంగా తరలించారంటూ ఆరోపణలు

హైదరాబాద్, నేటిధాత్రి:

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు రూ.29,792 స్టైపెండ్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎఫ్ఎంజీ వైద్య విద్యార్థులు చేపట్టిన నిరసన 34వ రోజుకు చేరింది. కోఠిలోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు.

ప్రస్తుతం తమకు నెలకు కేవలం రూ.5 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూ.29,792 స్టైపెండ్‌తో పాటు జనవరి 2026 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని ఎఫ్ఎంజీ వైద్య విద్యార్థులు స్పష్టం చేశారు.

అధికారుల నిర్లక్ష్యం అలాగే వేలాడుతున్న వైర్లు!

▶▶ వార్త ప్రచురించినా స్పందన కరువు
▶▶ ప్రమాదం జరిగితేనే చర్యలు తీసుకుంటారా?



పరకాల, నేటిధాత్రి: పరకాల పట్టణంలోని ప్రధాన రహదారి డివైడర్ల మధ్య వేలాడుతున్న వైర్లపై గతంలో వార్త ప్రచురించినప్పటికీ సంబంధిత అధికారుల్లో ఎలాంటి స్పందన కనిపించడం లేదు. గతంలో ఎలా ఉన్నాయో ఇప్పటికీ అలాగే ప్రమాదకరంగా వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారిపై నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో వైర్లు ఇలా నిర్లక్ష్యంగా వదిలేయడం ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్రికల్లో వార్తలు వచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి వేలాడుతున్న వైర్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందిస్తారా ముందుగానే చర్యలు తీసుకుంటారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

చలివాగు ఇసుక అక్రమ దందాను అరికట్టాలి

▶▶ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్



భూపాలపల్లి, నేటిధాత్రి: టేకుమట్ల మండలంలోని చలివాగు ప్రవహించే ప్రాంతాల్లో ఉన్న ఇసుకను అక్రమంగా తరలిస్తూ ఇసుక దందాకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనూ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ చలివాగు పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని వారు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యేలకు సంబంధించిన రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో ఇసుక దందా విచ్చలవిడిగా సాగుతోందని విమర్శించారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎవరు అధికారంలో ఉన్నా, ప్రస్తుతం ఎవరు అధికారంలో ఉన్నా అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత పాలకులపై ఉందని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం పరస్పరం విమర్శలు చేసుకోవడం మానుకొని, ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణా వల్ల చలివాగు సహజ ప్రవాహానికి, పర్యావరణానికి, భూగర్భ జలాలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రకృతి వనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇసుక తరలిస్తున్న వెహికల్స్ కు ఇన్సూరెన్స్ ఉండాలి డ్రైవర్ కు లైసెన్స్ ఉండాలి అగ్రికల్చర్ వెహికల్స్ నడవాలి కమర్షి వెహికల్ నడిపిస్తూ ఇష్టానుసారంగాఅక్రమ ఇసుక తరలిస్తున్న వారిపై చర్య తీసుకొని ఇసుక రవాణాను పూర్తిగా బంధు చేయాలని డిమాండ్ చేశారు

ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల ఎంపికలో అక్రమాలపై విచారణ జరిపించాలి

▶▶ బాధిత ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లికి వినతిపత్రం
▶▶ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్, నేటిధాత్రి: వరంగల్ జిల్లాలో ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల ఎంపిక ప్రక్రియలో మెరిట్ విధానానికి తూట్లు పొడుస్తూ నిబంధనలకు విరుద్ధంగా అభ్యర్థులను ఎంపిక చేశారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి అభ్యర్థికీ న్యాయం జరిగేలా చూడాలని ఆయన ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వరంగల్ జిల్లాకు చెందిన పలువురు అభ్యర్థులు శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా అభ్యర్థుల గోడును సానుకూలంగా ఆలకించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగ అభ్యర్థులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఎంపిక ప్రక్రియలో జరిగిన తీరుపై సంబంధిత అధికారులతో మాట్లాడి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా తన వంతుగా పూర్తి కృషి చేస్తానని ఆయన వారికి భరోసా కల్పించారు. అభ్యర్థులు ఎవరూ అధైర్యపడొద్దని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ధైర్యం చెప్పారు.

11 కేవీ విద్యుత్ టవర్‌కు ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య

▶▶ హాస్టల్‌కు వెళ్లనని చెప్పడంతో తండ్రి మందలించడంతో మనస్తాపం



పరకాల, నేటిధాత్రి: దామెర మండలం సింగరాజుపల్లికి చెందిన కుమ్మరి మదీర్(16)అనే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి ఉరివేసుకుని మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 7న హాస్టల్ నుంచి ఇంటికి వచ్చిన మదీర్ తిరిగి హాస్టల్‌కు వెళ్లనని చెప్పడంతో తండ్రి నాగరాజు చదువుకోవాలని సూచించారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన మదీర్ సోమవారం సాయంత్రం ఇంటి నుంచి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి 11 కేవీ విద్యుత్ టవర్‌కు ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాపారి కొమురయ్య మృతి పట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సంతాపం



నర్సంపేట,నేటిధాత్రి: నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ కిరాణా వర్తక సంఘ వ్యాపారి, 25వ వార్డు నివాసి కొంతం కొమురయ్య మంగళవారం హఠాన్మరణం చెందారు. ఆయన భౌతికకాయాన్ని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి ఎర్ర యాకూబ్ రెడ్డి, వార్డు అధ్యక్షుడు మహాదేవుని రాజ్ వీర్, చీకటి చిరంజీవి, చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌తో పోరాడుతున్న ఇస్త్రీ కార్మికుడికి ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత.

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:



పేగు క్యాన్సర్‌తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో తదుపరి వైద్యం చేయించుకోలేని నిరుపేద ఇస్త్రీ కార్మికుడు గుడేపు సారయ్యకు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. రామకృష్ణాపూర్‌లోని కాకతీయ కాలనీకి చెందిన సారయ్య ఇస్త్రీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గత కొంతకాలంగా తీవ్రమైన పేగు క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయనకు కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించి క్యాన్సర్ గడ్డను తొలగించారు. ఇప్పటికే వైద్య ఖర్చుల నిమిత్తం సుమారు రూ. 4 లక్షలు ఖర్చు చేశారు. ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు మరో శస్త్రచికిత్సతో పాటు కీమోథెరపీ చేయించుకోవాల్సి ఉంది. అయితే ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో తదుపరి వైద్యం కోసం సారయ్య కుటుంబ సభ్యులు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించారు. ఈ విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ట్రస్ట్ తరపున రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, దాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి సారయ్యకు మెరుగైన వైద్యం అందేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దాతలు ఎవరైనా సహాయం చేయదలచుకుంటే బాధిత కుటుంబాన్ని సంప్రదించాలని ట్రస్ట్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు బండారి భూమేష్, అధ్యక్షులు కల్వల సంపత్, సభ్యులు చంద్రమౌళి, మహేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు భరోసా ఏదీ...

▶▶ టీపీటీఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ విమర్శ
▶▶ 1.5 శాతం వాటా చెల్లిస్తున్నా అందని నాణ్యమైన వైద్య సేవలు
▶▶ ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత ప్రభుత్వ ప్రధాన బాధ్యత
▶▶ ప్రైవేటు ఏజెన్సీలే మేలని ఉపాధ్యాయుల చర్చలు



కేసముద్రం, నేటిధాత్రి: రాష్ట్రంలోని అన్ని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య పథకం ద్వారా నగదు రహిత వైద్య సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలనీ, ఈ పథకం అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగదు రైతు వైద్య సేవలు సక్రమంగా అందకపోవడంపై టీపీటీఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో , ప్రధాన కార్యదర్శి నర్సింహరాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ బేసిక్ పే లో 1.5 శాతం వాటా ధనాన్ని ఆరోగ్య పథకం కోసం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ, అవసరమైన సమయంలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లు అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం పొందవచ్చనే నమ్మకంతో ఈ పథకానికి తమ వేతనంలో నుంచి వాటా చెల్లిస్తున్నారనీ అయితే, అనేక ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులను అంగీకరించకపోవడం, అంగీకరించిన చోట కూడా అవసరమైన చికిత్సలు అందుబాటులో లేకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన సమయంలో ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతూ, సొంత డబ్బులతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటం విచారకరమని,జీవితాంతం ప్రభుత్వ సేవలందించిన ఉద్యోగులు, పదవీ విరమణ అనంతరం పెన్షనర్లు తమ ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వంపై ఆధారపడలేని దుస్థితి రావడం వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా తెలియజేస్తుందని విమర్శించారు. "ఉద్యోగుల బేసిక్ పేలో 1.5 శాతం వాటా వసూలు చేస్తున్నప్పుడు, అందుకు సమానమైన నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత కాదా??, ఉద్యోగుల నుంచి వాటా తీసుకుంటూ, అవసరమైన సమయంలో వైద్య సేవలు అందించలేని పథకం వల్ల ప్రయోజనం ఏమిటి?" అని అయన ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఆరోగ్య పథకం కంటే ప్రైవేట్ ఇన్సూరెన్స్ ఏజెన్సీలను ఆశ్రయించడం మేలనే అభిప్రాయం ఉద్యోగులు, పెన్షనర్లలో వ్యక్తమవుతోందంటే, ఈ పథకం అమలులో ఉన్న లోపాల తీవ్రతను అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఆసుపత్రులకు చెల్లించాల్సిన బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించి, ఆసుపత్రులు చికిత్స నిరాకరించకుండా చూడాలని, ఆరోగ్య పథకం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలనీ ఆయన సూచించారు. ఉపాధ్యాయులు , పెన్షనర్లు ప్రభుత్వానికి భారం కాదనీ, ప్రభుత్వ వ్యవస్థకు వెన్నెముక అని వారి ఆరోగ్య భద్రత ప్రభుత్వం కనీస బాధ్యత ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ వీసం నర్సయ్య, కార్యదర్శులు ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, బి. శ్రీను, ఎమ్. నరసింహ స్వామి, ఆర్. యాదగిరి, ఏ. రమాదేవి, టి.వి. బీజాయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ల్యాబర్తి విద్యార్థిని నందిని ఎంపిక



వర్ధన్నపేట, నేటిధాత్రి: వర్ధన్నపేట మండల పరిధిలోని ల్యాబర్తి పాఠశాల పూర్వ విద్యార్థిని, వెంకట్రావు కుమార్తె మంద నందిని జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) కళాశాల చింతకుంటలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నందిని... నవంబర్ 5, 6, 7 తేదీలలో గోదావరిఖని పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పాఠశాలల వాలీబాల్ (అండర్-17) క్రీడా పోటీలలో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచింది. తన అద్భుతమైన ఆటతీరుతో జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే తెలంగాణ బాలికల జట్టుకు ఎంపికైనట్లు ల్యాబర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగం శైలజ, వ్యాయామ ఉపాధ్యాయుడు జలగం రఘువీర్ తెలిపారు. ఈ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు డిసెంబర్ 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని శికర్ పట్టణంలో జరగనున్నాయి. నందిని గతంలోనూ మూడుసార్లు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని తన ప్రతిభను చాటుకుంది.

నందినికి అభినందనల వెల్లువ.. ల్యాబర్తి గ్రామం నుండి మొట్టమొదటిసారిగా జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన మంద నందినిని, విద్యార్థులను జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా ప్రోత్సహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు రఘువీర్‌ను పలువురు అభినందించారు. తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జెల్ల రమేష్ బాబు, ల్యాబర్తి హెచ్ఎం లింగం శైలజ, గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము, ఉప సర్పంచ్ సంకినేని గంగరాజు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పబ్బోజు సునీత, చింతకుంట కళాశాల ప్రిన్సిపల్ ఏ. లక్ష్మి, పీడీ సుష్మ, హౌస్ టీచర్ మాధురి, పీఈటీ సుజాత, వాలీబాల్ అకాడమీ కోచ్ బి. సతీష్, మాజీ పీఈటీ ఎం. వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి శ్రీకర్, కరోబార్ భాస్కర్లతో పాటు ల్యాబర్తి పాఠశాల ఉపాధ్యాయ బృందం, కళాశాల అధ్యాపకులు, గ్రామస్థులు నందినికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

యాదగిరిగుట్టలో మిట్ట వీరేష్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

▶▶ స్వర్గీయ మిట్ట రామ్ శంకర్ సేవా స్ఫూర్తితో అన్నదానం.. భక్తులు, స్థానికులకు అన్నప్రసాద వితరణ...



యాదగిరిగుట్ట, నేటిధాత్రి: అన్నదానం మహాదానమనే గొప్ప స్ఫూర్తితో యాదగిరిగుట్టలో మిట్ట వీరేష్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి విచ్చేసిన భక్తులతో పాటు స్థానికులకు సైతం అన్నప్రసాదాన్ని ఆప్యాయంగా వడ్డించారు. యాదగిరిగుట్టకు చెందిన స్వర్గీయ మిట్ట రామ్ శంకర్ గౌడ్ కుమారుడైన మిట్ట వీరేష్ ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించడం విశేషం. తండ్రి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ భక్తులతో పాటు స్థానికులకు అన్నప్రసాదం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిట్ట వీరేష్ మాట్లాడుతూ.. ఆకలితో వచ్చిన వారికి ఆప్యాయంగా అన్నం పెట్టడం భగవంతునికి చేసే సేవతో సమానమని, అన్నదానం ద్వారా కలిగే సంతృప్తి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. యాదాద్రి క్షేత్రానికి విచ్చేసే భక్తులతో పాటు స్థానికులకు సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, దాతృత్వం, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. మిట్ట వీరేష్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు, స్థానికులు అభినందించారు.

కార్తీక మాస ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల, నేటిధాత్రి: పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాస ఉత్సవాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

యాదగిరిగుట్టలో 48వ రోజుకు చేరిన బీసీ రాజ్యాధికార యాత్ర

▶▶ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.. జూనియర్ కళాశాలను సందర్శించిన తీన్మార్ మల్లన్న



యాదగిరిగుట్ట, నేటిధాత్రి: బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర 48వ రోజుకు చేరుకుంది. మంగళవారం యాదగిరిగుట్ట నుంచి ఆలేరు వైపు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తీన్మార్ మల్లన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక బాలికల జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించారు. బీసీ రాజ్యాధికార సాధన లక్ష్యంగా కొనసాగుతున్న ఈ యాత్రలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుస్తూ యాత్రను ముందుకు తీసుకెళ్తున్నారు.

మల్లక్కపేటలో తెలంగాణ ఉద్యమకారుల గ్రామ కమిటీ ఎన్నిక



పరకాల, నేటిధాత్రి: తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవికుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి పరకాల మండల అధ్యక్షుడు దామెర మొగిలి ఆధ్వర్యంలో మల్లక్కపేట గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా భయ్యా రాజేందర్,గౌరవ అధ్యక్షుడిగా బండి రవీందర్,ఉపాధ్యక్షుడిగా బయ్యా మధుకర్,ప్రధాన కార్యదర్శిగా బయ్యా రవి,కార్యదర్శిగా బొట్ల స్వామి,ప్రచార కార్యదర్శిగా కొడపాక కృష్ణంరాజు,కోశాధికారిగా గంగూజుల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దామెర మొగిలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గ్రామగ్రామాన ఉద్యమకారులు పార్టీలకతీతంగా పోరాటం చేశారని,వారి పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులకు తగిన గుర్తింపు,న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందనే విషయాన్ని కేటీఆర్ సైతం ఇటీవల అంగీకరించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యా గణపతి,బయ్యా రమేష్,బొజ్జం చిరంజీవి,దేవరకొండ రాజశేఖర్,బుర్రి సర్వేశం,బుర్రి చంద్రయ్య,బొజ్జం రవి,బయ్యా రమేష్,బాణాల సునీల్ కుమార్,బయ్యా బక్కయ్య,భయ్యా పోచాలు తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

అనాథ ఆడబిడ్డకు 'ఉబుంటు టీం' భరోసా



▶▶ తక్షణ సాయంగా రూ. 10 వేల నగదు అందజేత
▶▶ దుగ్గొండి మండలంలో మానవత్వం చాటుకున్న స్వచ్ఛంద సంస్థ

దుగ్గొండి, నేటిధాత్రి: విధి చేసిన గాయానికి కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి అనాథగా మిగిలిన ఓ యువతికి ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ 'ఉబుంటు టీం' అండగా నిలిచింది. దుగ్గొండి మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన నంగునూరు ప్రత్యూష తల్లిదండ్రులు స్వరూప, చేరాలు 20 ఏళ్ల క్రితమే మరణించారు. అప్పటినుంచి అన్నయ్యే అన్నితానై ఆమెను పెంచి పెద్దచేశాడు. అయితే, ఇటీవలే ఆయన కూడా గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూయడంతో ప్రత్యూష తీవ్ర విషాదంలో మునిగిపోయి ఒంటరిదైంది. ఈ విషాదకర సంఘటనపై 'ఉబుంటు టీం' సభ్యులు మానవత్వంతో స్పందించారు. ఆ యువతికి తక్షణ ఆర్థిక సాయంగా రూ. 10 వేలు ప్రకటించారు. మంగళవారం నాచినపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉబుంటు టీం ప్రతినిధి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి,స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజుతో కలిసి బాధిత యువతికి ఆ నగదును అందజేశారు. కష్టకాలంలో తమవంతు బాధ్యతగా అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు దేవేందర్, కొత్తపెల్లి నరసయ్య, స్థానికులు పెండ్యాల స్వామి, నంగునూరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గుమ్మడి శ్రీదేవి ఎన్నిక.



చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కొనసాగుతున్న గుమ్మడి శ్రీదేవి కి కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ పార్టీ డెవలప్మెంట్ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలో కి తీసుకురావడానికి చేసినటువంటి విశేష కృషికి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలుగాలి నాలుగువసారి ఎంపిక చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుపిసిసి అధ్యక్షులు పెద్దలు మహేష్ కుమార్ గౌడ్ గారు నేను పార్టీ కోసం పనిచేసిన సేవలను గుర్తించి నాలుగో సారి నాకు ఈ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ముఖ్యంగా భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నియోజక వర్గ అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్న గండ్ర సత్యనారాయణ రావుకి జిల్లా మంత్రివర్యులు పెద్దలు ఐటి శాఖ మాత్యులు పెద్దలు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి , ట్రేడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి గారికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్వర్ణక్కలి గార్లకు జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు... అలాగే తనకు ఇచ్చిన పదవికి తగు న్యాయం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ మహిళ లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి గారు మహిళల సంక్షేమం కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న పథకాల గురించి ప్రభుత్వ పనితీరును ప్రజలందరికీ నిరంతరం కష్టపడుతూ ప్రజల్లోకి తీసుకుపోతూ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలియజేశారు.

సెక్టర్ పరిధిలోని పద్మనగర్ అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ టు అంగన్వాడి లో పది నిమిషాల కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మోర నిర్మల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ ప్రత్యేకంగా హాజరై. పిల్లల ఎదుగుదల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు అందించాల్సిన ఆహార పదార్థాల గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తూ అంగన్వాడి ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ పిల్లల బరువు ఎత్తును పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పద్మనగర్ గ్రామ సర్పంచ్ మోర నిర్మల. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ. సూపర్వైజర్ సౌజన్య. మెడికల్ సిబ్బంది గ్రామ పాలకవర్గం గ్రామ ప్రజలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

▶▶రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలి

▶▶వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు CITU ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేత



చందుర్తి, నేటిధాత్రి: ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో జుకుఖ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ, చందుర్తి, కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆశా వర్కర్లు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసానికి వెళ్లి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించేలా ఆది శ్రీనివాస్ చొరవ తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జయశీల, గాయత్రి, జమున, లత, మమత, లక్ష్మీ, అరుణ, జ్యోతి, రత్నమాల, హేమలత, ఉమ, రేఖ తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ఆకస్మిక తనిఖీ

▶▶విధులకు గైర్హాజరైన సిబ్బందిపై ఆగ్రహం

▶▶ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని హెచ్చరిక



పరకాల, నేటిధాత్రి: పరకాల మున్సిపల్ కార్యాలయంపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మంగళవారం కార్యాలయానికి చేరుకున్న ఆయన అధికారుల,సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించడంతో పాటు విధుల నిర్వహణ తీరును సమీక్షించారు. హాజరు రిజిస్టర్ తనిఖీ చేయగా విధులకు హాజరుకాని సిబ్బందిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.అధికారులు,సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తును పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం పట్టణంలో పారిశుధ్యం,తాగునీటి సరఫరా,వీధి దీపాలు,రహదారుల నిర్వహణ,పట్టణ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు.అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ పాలన సాగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో చైర్మన్ సునీల్,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ ప్రవేశ పరీక్షల శిక్షణ కోసం పార్ట్ టైం గెస్ట్.ఫ్యాక్టరీ ప్యాకల్టీ నియామకాలు



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం మండపల్లి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్ట్ టైం గెస్టు ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మామిళ్ల విట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా. PM. SHRI. తెలంగాణ మోడల్ స్కూల్. జూనియర్ కళాశాల మండపల్లి ఆధ్వర్యంలో. నిర్వహిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్. స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్. (Ylloes) మండ పల్లివిద్యార్థులకు. నాణ్యమైన ఐఐటి. నీట్ శిక్షణ అందించేందుకు మొత్తం ఆరు పార్ట్ టైం గెస్టు ఫ్యాకల్టీ పోస్టులకు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేస్తూ. నియామకలో భాగంగా ఫిజిక్స్. కెమిస్ట్రీ సబ్జెక్టులకు వారానికి నాలుగు రోజులు. సాయంత్రం తరగతులకు బోధించాల్సి ఉంటుందని. ఉదయం సాయంత్రం తరగతులు ఉంటాయని. మ్యాథ్స్ –ా. మ్యాథ్స్ దీ. బోటనీ. జూవాలజి సబ్జతులకు వారానికి రెండు రోజులు. రోజుకు రెండు పీరియడ్ల చొప్పున తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని. తెలియజేశారు. అన్ని సబ్జెక్టులకు గంటకు. రూ. 600. చొప్పున గౌరవ వేతనం చెల్లించబడుతుందని. సంబంధిత సబ్జెక్టులో పీజీ అర్హతతో పాటు. ఐఐటి నీటి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులకు బోధించిన అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు తీసుకోవడానికి అర్హులని. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ రెజ్యూమ్ తొ. పాటు విద్యార్హత అనుభవం ధృవీకరణ పత్రాలను. నవంబర్.12. 2026. తేదీలోగా.PM. SHRI. తెలంగాణ మోడల్ స్కూల్ మండపల్లి కార్యాలయంలో సమర్పించాలని. మండపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మామిళ్ళ విట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం టెక్స్టైల్ పార్క్ ఇందిరమ్మ గ్రామపంచాయతీ కాలనీలో. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి. మంత్రులు పొన్నం ప్రభాకర్ కి. ఉత్తంకుమార్ రెడ్డికి. జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి. ప్రభుత్వ ఆది శ్రీనివాస్ కి. సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కెకే మహేందర్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ. ప్రజా ప్రభుత్వం పై గ్రామ ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిగల రాజు. జిల్లా కోఆర్డినేటర్ జలగం ప్రవీణ్ మండపల్లి గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్. ఏం సి డైరెక్టర్ పరశురాములు. జిల్లా కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు భరత్ గౌడ్. మండల పార్టీ ఉపాధ్యక్షులు బండి పరిసరాములు. ఎడ్ల తిరుపతి. కర్ణాకర్. గ్రామ పార్టీ అధ్యక్షులు శ్యామ్. శ్రీరామ్. నరేష్. పంచాయతీ కార్యదర్శి పవన్. జిపిఓ. భరత్. ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్. వార్డు సభ్యులు. రమ. శారద. లక్ష్మి. రోజా గ్రామ ప్రజలు పాల్గొన్నారు

నర్సంపేట నుండి శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు





నర్సంపేట, నేటిధాత్రి: శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం నర్సంపేట డిపో నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీమతి ఎం. సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకు సంబంధించి రాజుపేట గ్రామంలోని అయ్యప్ప స్వాములను మంగళవారం కలిసి బస్సుల వివరాలు, కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పించారు. శబరిమల యాత్రకు వెళ్లాలనుకునే భక్తులు ముందస్తు బుకింగ్ కోసం 9959226052, 7382856034, 9704644543 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని డిఎం సరస్వతి సూచించారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప భక్తులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం అయ్యప్ప స్వాములకు పండ్లు అందజేశారు.


వైకుంఠధామం భూమి కొనుగోలులో అసలు కథేమిటి

▶▶2019 నాటి పంచాయతీ లెటర్‌హెడ్‌లో సర్వే నంబర్‌తో సహా భూమి వివరాలు!

▶▶చెక్కు చెల్లింపుల ప్రస్తావన.. నేటికీ పంట సాగులో అదనపు భూమి!



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేయాల్సిన వైకుంఠధామం భూమి విషయంలో అనేక ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. మొదట పన్నెండు గుంటల భూమిని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించిన గ్రామపంచాయతీ, ఆభూమి సరిపోదని గుర్తించిన అనంతరం మరో పదమూడు గుంటల భూమిని సమకూర్చుకోవాలని నిర్ణయించినట్లు పత్రాలు వెల్లడిస్తున్నాయి. అయితే అదనపు భూమి కొనుగోలు ప్రక్రియ పూర్తయిందా? ఆ భూమి గ్రామపంచాయతీ ఆధీనంలోకి వచ్చిందా? ప్రస్తుతం ఇతరులు వ్యవసాయ పంటలు సాగు చేస్తున్న పరిస్థితి ఎందుకు కొనసాగుతోంది? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.



▶▶**2019 నాటి లెటర్‌హెడ్‌లో కీలక వివరాలు!**

గ్రామపంచాయతీ కార్యాలయం, గోపాల్‌రావుపేట పేరుతో ఉన్న 09-09-2019 తేదీ నాటి లెటర్‌హెడ్‌పై అదనపు భూమికి సంబంధించిన వివరాలు చేతిరాతతో నమోదు చేయబడ్డాయి. అందులో సర్వే నంబర్ 472/ఏగా కనిపిస్తుండగా, మరో పదమూడు గుంటల భూమి, వైకుంఠధామం అవసరానికి సంబంధించిన ప్రస్తావన ఉంది. అదనంగా చెల్లించిన మొత్తానికి సంబంధించిన వివరాలు, చెక్కు చెల్లింపు ప్రస్తావన కూడా పత్రం దిగువ భాగంలో కనిపిస్తున్నాయి. దీంతో మొదట కొనుగోలు చేసిన పన్నెండు గుంటలకు అదనంగా మరో పదమూడు గుంటలు సమకూర్చుకోవాలనే ప్రయత్నం జరిగినట్లు తెలుస్తోంది. ఈరెండు కలిపి ఇరవై ఐదు గుంటల భూమి అవసరానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

▶▶**కాగితాలపై భూమి వివరాలు.. క్షేత్రస్థాయిలో పంట సాగు!**

అదనపు పదమూడు గుంటల భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్, యాజమాన్య బదిలీ పూర్తయినట్లు ఆధారాలు లభించలేదు. ప్రస్తుతం ఆభూమిలో వ్యవసాయ పంటలు సాగు చేస్తున్నట్లు సమాచారం. గ్రామపంచాయతీ లెటర్‌హెడ్‌పై భూమి వివరాలు నమోదు చేసినప్పటికీ, భూమిని చట్టబద్ధంగా గ్రామపంచాయతీకి బదిలీ చేయడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదు? చెల్లింపులు ఎవరికి చేశారు? చెక్కు ఎవరి పేరుతో జారీ చేశారు? సంబంధిత భూమి యజమాని అంగీకారం తీసుకున్నారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

▶▶**పంచాయతీ కార్యదర్శి బాధ్యతలపై ప్రశ్నలు!** తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లోని సెక్షన్ 43(4) ప్రకారం గ్రామపంచాయతీ తీర్మానాల అమలుకు పంచాయతీ కార్యదర్శి బాధ్యత వహించాలి. సెక్షన్ 43(5)(vii) ప్రకారం గ్రామపంచాయతీ స్థిర, చరాస్తుల రిజిస్టర్ నిర్వహించడం, పంచాయతీ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవడం, గ్రామపంచాయతీ భూములను పంచాయతీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించడం ఆయన విధుల్లో భాగం. మరి అదనపు పదమూడు గుంటల భూమి విషయంలో తీసుకున్న చర్యలేమిటి? భూమి కొనుగోలుకు సంబంధించిన చెల్లింపులు పంచాయతీ లెక్కల్లో నమోదయ్యాయా? రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎందుకు పూర్తికాలేదు? ప్రస్తుతం ఆ భూమిలో సాగు చేస్తున్న వ్యక్తులకు సంబంధించిన వివరాలు అధికారుల వద్ద ఉన్నాయా? అనే ప్రశ్నలకు పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

▶▶**జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణకు ఆదేశించాలి!** సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన పత్రాలు, 2019 నాటి గ్రామపంచాయతీ లెటర్‌హెడ్, గ్రామసభ తీర్మానాలు, చెక్కు చెల్లింపుల వివరాలు, మొదటి పన్నెండు గుంటల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆధారంగా తీసుకొని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, తహసీల్దార్ సమగ్ర విచారణ చేపట్టాలి. ముఖ్యంగా సర్వే నంబర్ 472/ఏ లోని భూమి యాజమాన్యాన్ని, హద్దులను క్షేత్రస్థాయిలో నిర్ధారించాలని, మొదటి పన్నెండు గుంటలు, అదనంగా ప్రతిపాదించిన పదమూడు గుంటల భూములను విడివిడిగా పరిశీలించాలి. రెండో భూమి కొనుగోలుకు సంబంధించి చెల్లింపులు, ఒప్పందాలు, యాజమాన్య హక్కులు నిర్ధారించి, చట్టబద్ధంగా గ్రామపంచాయతీకి బదిలీ చేసే అవకాశం ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వైకుంఠధామం కోసం నిర్ణయించిన భూమి ప్రజల అవసరాలకు అందుబాటులోకి రావాలని, ప్రజల చందాలు, గ్రామసభ నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా వాటి అమలుపై అధికారులు బాధ్యత వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కరువు మండలాల ప్రకటనలో పూర్తి వివక్ష చూపించారు

▶▶గణపురం, చలివాగు చెరువులను పూర్తిస్థాయిలో నింపి రైతులకు సాగునీరు అందించాలి

▶▶రైతులకు నీళ్లు ఇవ్వరు.. కరువు మండలాలుగా ప్రకటించరు

▶▶ప్రతిపక్ష గొంతును నొక్కడం ప్రజాస్వామ్యానికి విరుద్ధ

▶▶మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



భూపాలపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని,ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వస్తే పోలీసులను అడ్డుపెట్టి సభకు రాకుండా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రాహుల్ గాంధీ నల్ల టీషర్టు ధరించి పార్లమెంట్‌కు వెళ్లవచ్చు.. కానీ రాష్ట్రంలో ప్రతిపక్షానికి ఆ హక్కు లేదా అని ప్రశ్నించారు. కేంద్రంలోని ప్రతిపక్ష పార్టీకి ఒక న్యాయం, రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీకి మరో న్యాయమా..? అని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలను ఏకపక్షంగా నిర్వహిస్తూ ప్రతిపక్ష గొంతును నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులకు ప్రకృతి కారణమైనప్పటికీ, ప్రభుత్వ నిర్ణయాలు రైతుల కష్టాలను మరింత పెంచుతున్నాయని విమర్శించారు. రైతులకు సాగునీరు అందించడంలో, విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రస్తుత శాసన సభ సభ్యుడిని నాగారం గ్రామంలో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు నీరు కావాలని కోరితే కేసులు పెడతామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పంటలు పండించుకోవాలనుకునే రైతులను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం వారిని భయభ్రాంతులకు గురిచేయడం బాధాకరమన్నారు.భూపాలపల్లి జిల్లాలో కరువు మండలాల ప్రకటనలో ప్రభుత్వం అనుసరించిన విధానంపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అటవీ ప్రాంతమైన పలిమెల, మహాముత్తారం, మహాదేవపూర్, కాటారం వంటి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న గణపురం, మొగుళ్ళపల్లి, రేగొండ, చిట్యాల, టేకుమట్ల వంటి మండలాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు.చిన్న మండలమని గోరికొత్తపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన ప్రభుత్వం, మిగిలిన మండలాల రైతుల కష్టాలను ఎందుకు గుర్తించడం లేదని నిలదీశారు.కరువు మండలంగా ప్రకటించడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని డిమాండ్ చేశారు.గతంలో ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు ఏర్పడకుండా, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించామని గుర్తు చేశారు.రామప్ప నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా గణపురం, భీంగణపురం,చలివాగు ప్రాంతాలకు నీరు అందితే దాదాపు 10 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం రామప్పలో నీరు ఉన్నప్పటికీ గణపురం చెరువును పూర్తిస్థాయిలో నింపడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో గణపురం చెరువును పూర్తిస్థాయిలో నింపి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, అవసరమైతే రెండో పంటకు కూడా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.చలివాగు ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందించడం లేదని, ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్న ప్రభుత్వం స్థానిక రైతుల ప్రయోజనాలను విస్మరిస్తోందని విమర్శించారు.దేవాదుల పథకం మోటార్లను తరచూ ఆన్, ఆఫ్ చేయడం వల్ల పైప్‌లైన్లకు లీకేజీలు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.దేవాదుల పథకం మోటార్లు నిరంతరాయంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిర్వహణ పనులు చేపట్టి నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.దేవాదుల పథకం పూర్తిస్థాయిలో పనిచేస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాలో కరువు పరిస్థితులను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించడంలో విఫలమవడంతో పాటు కరువు మండలాల ప్రకటనలోనూ నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.రైతులకు నీళ్లు ఇవ్వరు.. కరువు మండలాలుగా ప్రకటించరు.. మరి రైతులు తమ కష్టాలను ఎవరికి చెప్పుకోవాలి...? అని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గనపురం, సలివాగు చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారురాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చిందని, జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నియామకాలపై గొప్పగా ప్రకటించిందని గండ్ర గుర్తు చేశారు.కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నిరుద్యోగ యువతను మభ్యపెట్టేందుకు కొత్త కొత్త ప్రకటనలు చేస్తూ ఎన్నికల రాజకీయాలకు ఉపయోగించుకోవాలని చూస్తోందని విమర్శించారు.రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ సకాలంలో చెల్లించకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావాల్సిన డబ్బులు అందకపోవడంతో పిల్లల వివాహాలు, వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలను తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్ష నాయకులను అరెస్టులు, ముందస్తు నిర్బంధాలతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని, మరి తెలంగాణలో ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్న నిర్బంధాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం తన విధానాలను మార్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

మొగుళ్లపల్లిలో మద్యం సిండికేట్ దందా

▶▶రెండు వైన్స్ ఉంటే ఒకదానిలో అమ్మకాలు, మరొకదానిలో బెల్ట్ షాపులకు సరఫరా

▶▶చోద్యం చూస్తున్న అధికారులు -ఎంఆర్పీ ధరలకే విక్రయించాలి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలి-మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్





మొగుళ్లపల్లి నేటిధాత్రి: మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మద్యం వ్యాపారుల సిండికేట్ దందా యథేచ్ఛగా సాగుతోంది. ఇక్కడ ఉన్న రెండు వైన్స్ షాపుల యజమానులు కుమ్మక్కై ఒక వైన్స్ లో నేరుగా విక్రయాలు జరుపుతూ, మరొక వైన్స్ నుండి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ఆరోపించారు.ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తున్నారని, బెల్ట్ షాపుల ద్వారా కూడా అధిక ధరలకు అమ్ముతూ సామాన్యులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్ షాపులు నిర్ణీత సమయం వరకు తెరిచి ఉండాల్సి ఉండగా, ఇక్కడ రాత్రి 8 గంటలకే మూసివేసి బయట అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారని, అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలని, సమయపాలన పాటించాలని, బెల్ట్ షాపుల ద్వారా జరుగుతున్న అక్రమ విక్రయాలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

శాంతి, సుస్థిర అభివృద్ధికి శాస్త్ర విజ్ఞానమే పునాది



నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ సైన్స్ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, నేటిధాత్రి: శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకు వినియోగించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ పేర్కొన్నారు.ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం నవంబర్ 10న నిర్వహించే ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల లైఫ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లైఫ్ సైన్సెస్ ఇంచార్జ్ డాక్టర్ ఎం. రాంబాబు సమన్వయకర్తగా వ్యవహరించగా, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, నేటి ఆధునిక ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానం మానవ జీవితంలో అంతర్భాగంగా మారిందన్నారు. వైద్యం, వ్యవసాయం, విద్య, పర్యావరణ పరిరక్షణ, సమాచార సాంకేతికత వంటి రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలు విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని వివరించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని, మూఢనమ్మకాలను విడనాడి, పరిశోధనాత్మక ఆలోచనలతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. లైఫ్ సైన్సెస్ విభాగాల అధిపతి డాక్టర్ ఎం. రాంబాబు మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే సాధనంగా ఉపయోగపడాలని తెలిపారు. జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, ఆరోగ్య సంరక్షణ, వాతావరణ మార్పులపై అవగాహన పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి యునెస్కో ప్రకటించిన శాస్త్ర దౌత్యం ద్వారా ఉమ్మడి అవగాహన అనే అంశం ప్రాధాన్యాన్ని వివరించారు. దేశాల మధ్య శాస్త్రీయ సహకారం, విజ్ఞాన మార్పిడి, అంతర్జాతీయ సౌభ్రాతృత్వం ద్వారా ప్రపంచ శాంతి, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతాయని విద్యార్థులు శాస్త్రీయ పరిశోధనలు, ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచుకోవాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ఆధునిక శాస్త్ర సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ సైన్స్ విభాగాల అధ్యాపకులు, డాక్టర్ రాజేందర్, డాక్టర్ మోహన్,నిజాముద్దీన్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

మియాపూర్ 400 ఎకరాల భూమిని ప్రజా ప్రయోజనాలకే కేటాయించాలి

- ప్రభుత్వ భూములను అమ్మాలని చూస్తే ఊరుకోం: రవికుమార్ యాదవ్
- పేద ప్రజల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి
- రియల్ ఎస్టేట్ మాఫియాకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర
- స్థానిక ఎమ్మెల్యే నోరు విప్పకపోవడం ఆయన అసమర్థతకు నిదర్శనం
- ఎం.ఏ. నగర్ బాధితులకు అండగా ఉంటాం... అవసరమైతే జైలుకైనా సిద్ధం



శేరిలింగంపల్లి, నేటిధాత్రి: మియాపూర్ పరిధిలోని వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ మాఫియాకు విక్రయించేందుకు కుట్ర పన్నుతోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రవికుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మియాపూర్ సర్వే నంబర్లు 100, 101 లలోని 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు తుది తీర్పునిచ్చిన నేపథ్యంలో, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు



ఈ భూములను అమ్మాలని నిర్ణయించినట్లు ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఎం.ఏ. నగర్ కాలనీలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఇళ్లు కోల్పోతున్న స్థానిక నివాసితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవికుమార్ యాదవ్ మాట్లాడారు. దశాబ్దాల పోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో విముక్తి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... "మియాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 100లో 277 ఎకరాల 05 గుంటలు, సర్వే నంబర్ 101లో 273 ఎకరాల 34 గుంటలు కలిపి మొత్తం సుమారు 550 ఎకరాల 39 గుంటల భూమి ఉంది. 1912 నాటి సర్వే రికార్డుల నుంచే ఇది సర్కారు భూమిగా నమోదై ఉంది. 1949లో జాగీర్ల రద్దుతో పూర్తిగా ప్రభుత్వ పరమైంది. ప్రైవేట్ వ్యక్తుల అక్రమ వాదనలను తోసిపుచ్చుతూ 2003లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. తాజాగా దశాబ్దాల న్యాయపోరాటానికి తెరదించుతూ సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వడం స్వాగతించదగ్గ పరిణామం" అని తెలిపారు. ప్రజాహిత పనులకే ఖాళీ భూములు వాడాలి వేల కోట్ల విలువైన ఈ ఆస్తిని ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా, ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికో లేదా రియల్ ఎస్టేట్ వ్యాపారుల లాభాల కోసమో కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ విస్తీర్ణంలో సుమారు 150 ఎకరాల్లో పేద ప్రజలు ఎం.ఏ. నగర్, స్టాలిన్ నగర్ వంటి కాలనీలు ఏర్పాటు చేసుకుని దశాబ్దాలుగా జీవిస్తున్నారని గుర్తుచేశారు.మిగిలిన 400 ఎకరాలు ఖాళీగా ఉన్నాయని, ఈ భూములను అమ్మి సొమ్ము చేసుకునే బదులు శేరిలింగంపల్లి ప్రజల అవసరాల కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు. అన్ని హంగులతో కూడిన ఒక పెద్ద ప్రభుత్వ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రజల ఆహ్లాదం కోసం భారీ పార్కులు మరియు నిరుపేదలకు పక్కా గృహనిర్మాణం వంటి ప్రజాహిత పనులకు ఈ భూమిని కేటాయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు.స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు అధికారం, ఆస్తులు కాపాడుకోవడం కోసం పార్టీలు మారే స్థానిక ఎమ్మెల్యేకు ప్రజల అవసరాలపై ఎలాంటి ధ్యాస లేదని ధ్వజమెత్తారు. ప్రజల ఓట్లతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యేకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ భూముల అమ్మకం ప్రక్రియను అడ్డుకోవాలని సవాల్ విసిరారు. సొంత నియోజకవర్గంలో వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రియల్ మాఫియా పంచుకుంటున్నా, కనీసం నోరు విప్పలేని అసమర్థుడిగా ఎమ్మెల్యే మిగిలిపోయారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్త పోరాటానికి సిద్ధం "శేరిలింగంపల్లి బిడ్డగా ఇక్కడి ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. తరతరాలుగా గుడిసెలు, ఇళ్లు వేసుకుని నివసిస్తున్న పేదల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. శేరిలింగంపల్లి ప్రజలారా, మన భూములను మనమే రక్షించుకుందాం. మీకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవడానికి, మీ తరఫున అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను" అని స్థానిక నివాసితులకు రవికుమార్ యాదవ్ పూర్తి భరోసా కల్పించారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే శేరిలింగంపల్లి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలపై పోరాటం ప్రారంభిస్తామని, బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ముఖ్య నాయకుల హాజరు:ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు విజయేందర్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారామ రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గణేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు రాఘవేంద్ర రావు, నాగేశ్వర్ గౌడ్, సమ్మెట ప్రసాద్, మహేష్ యాదవ్, రాజేష్ గౌడ్, రాము, ప్రకాష్, ప్రవీణ్ తదితరులతో పాటు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు ఎం.ఏ. నగర్, స్టాలిన్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుడు బల్గూరి మహేందర్ రావుకు పీహెచ్‌డీ పట్టా

- కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్
- అధ్యాపకులు,సిబ్బంది ఘన సన్మానం

పరకాల, నేటిధాత్రి: పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న బల్గూరి మహేందర్ రావుకు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ (పీహెచ్‌డీ) ప్రదానం చేసింది. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రొఫెసర్ పి.వరలక్ష్మి పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఆఫ్ రిఫార్మ్స్ ఆన్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ మైక్రో,స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్– ఎస్టడీఆఫ్ సెలెక్ట్ యూనిట్స్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్" అనే అంశంపై పరిశోధన చేసి ఈ పట్టా





పొందారు. గత 14 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న మహేందర్ రావు బోధనతో పాటు పరిశోధన రంగంలోనూ తన ప్రతిభను చాటుకున్నారు.పరకాల సమీపంలోని రంగాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన పాఠశాల విద్యను రంగాపురం,మొగుళ్లపల్లిలో,ఇంటర్మీడియట్‌ను పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,డిగ్రీని వరంగల్ ఎల్.బి.కళాశాలలో,ఉన్నత విద్యను విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అభ్యసించారు.పరకాలలో విద్యాభ్యాసం చేసి,పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా సేవలందిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బేతి సంతోష్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది మహేందర్ రావును శాలువా,పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఆయన పరిశోధనా విజయం కళాశాలకు గర్వకారణమని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు,పనులను గుర్తించి,నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి అధికారులతో వివిధ ప్రభుత్వ పథకాల అమలు,పెండింగ్ దరఖాస్తులు,అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నంబర్ 76, 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు,భూ భారతి కార్యక్రమం,భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జి.ఓ. నం. 76, 58, 59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు.భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు.రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని,భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి,అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన



ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని,నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకొని, ప్రజలకు సంబంధించిన సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని తెలిపారు.లక్సెట్టిపేట మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ట్రేడర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్ లతో కలిసి ప్రారంభించారు.ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు,ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని,తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు.26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. పచ్చి బియ్యం బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు,హెచ్.ఎం.టి. స్టీమ్ రకం బియ్యం బస్తా 1 వేయి 898 రూపాయలు,జె.ఎస్.ఆర్. స్టీమ్ బియ్యం 1 వేయి 924 రూపాయలు,పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్,ధాన్యం మిల్లింగ్ కార్యకలాపాలకు రైస్ మిల్లులు కీలకంగా నిలుస్తాయని, రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేయడం, ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం సేకరణ,కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు.మిల్లింగ్ ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ,సంబంధిత శాఖల మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యకలాపాలు కొనసాగించాలని సూచించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, భోజన శాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలతో, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని,అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలని,భోజనం నాణ్యత,వంటశాల పరిసరాలు, పరిశుభ్రత తదితర అంశాలను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని,ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం ఘనంగా విజయవంతం



కరీంనగర్, నేటిధాత్రి: చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు, ఫ్యాక్స్। ఐకేపి। డిసిఎమ్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, రామడుగు మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ పాల్గొని కేంద్రాలను ప్రారంభించారు. చిప్పకుర్తి, లక్ష్మీపూర్, దత్తోజిపేట, వెంకటరావుపల్లి, గుండి, గోపాల్ రావుపేట, సర్వారెడ్డిపల్లి (గంగాధర మండలం), ముప్పిడిపల్లి (గంగాధర మండలం), తిర్మలాపూర్, రామచంద్రాపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించి, రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వడ్లను సకాలంలో, సక్రమంగా కొనుగోలు చేస్తామని, తూకంలో పారదర్శకత పాటిస్తామని, ప్రతి కేంద్రంలో గోనె సంచులు, టార్పాలిన్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించామని తెలిపారు. రైతులే తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దావా అనంతరెడ్డి, మల్లేశం, ఎడవల్లి వనజనరేందర్ రెడ్డి, కత్తి సమత మధు, మధుకర్ రెడ్డి, అంజలి రవిందర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, చిలమల సుధాకర్, కరబుజ తిరుపతి, ఎపిఎమ్ జ్యోతి, సిసి వనిత, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కటుకం మనీష్, నాయకులు, పిండి సత్యం, లక్ష్మారెడ్డి, కాడె శంకర్, రంగన్న, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, రాయుడు, బాపురాజు, సంతోష్ రెడ్డి,రాంరెడ్డి, రవీందర్, వేణు, మహేష్, కనకయ్య, లక్ష్మణ్, హనుమంతు, అంజలి, నర్సింగ్, వర్ధన్, రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పడిపూజ కార్యక్రమానికి కేటీఆర్ ని ఆహ్వానించిన గుర్ల తిరుమలేష్



శేరిలింగంపల్లి, నేటిధాత్రి: ఈ నెల 15వ తేదీన నేతాజీ నగర్‌లోని గుల్మోహర్ పార్క్‌లో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్ల తిరుమలేష్ నేతృత్వంలో ప్రతినిధి బృందం కేటీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూజా కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ సందర్భంగా తిరుమలేష్ ఆహ్వానాన్ని కేటీఆర్ గారు సానుకూలంగా స్వీకరిస్తూ... పడిపూజ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ గారిని కలిసిన వారిలో ముఖ్య నాయకులు వాకిటి శంకర్, వడ్డే శ్రీనివాస్ మరియు ఇతర స్థానిక నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

పెద్దగుడెం తండాలో హిమ బిందును ఆశీర్వదించిన మాజీ మంత్రి చిన్నారెడ్డి



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి మండలం పెద్దగూడెం తాండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజు నాయక్ కూతురు హిమబిందు పుష్పాలంకరణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి హాజరు కాలేదు ఈసందర్భంగా మంగళవారం నాడు మాజి మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి పెద్దగుడెం తండాలో కాంగ్రెస్ పార్టీ నేత రాజు నాయక్ నివాసానికి వెళ్లి ఆయన కూతురు హిమబిందువును ఆశీర్వదించారు. ఈమేరకు రాజునాయక్ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు మాజీ మంత్రి చిన్నన్న వెంట వనపర్తి మండల్ సింగల్ విండో మాజీ అధ్యక్షులు సహదేవ్ యాదవ్, వనపర్తి జిల్లా కోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు న్యాయవాది డి కిరణ్ కుమార్, జిల్లా ఎన్ఎస్ఐ నాయకులు చరణ్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల రాము, వార్డు మెంబర్ మోహన్ నాయక్ తదితరులు ఉన్నారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన.



ఇనుగుర్తి, నేటిధాత్రి: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ - బోనగిరి రాజేష్ ఫైర్

- హామీలు మాటలకే పరిమితం – ఎన్నికల ముందే జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వాలి – దరఖాస్తు ఫీజులు తగ్గించాలి



మొగులపల్లి, నేటిధాత్రి: నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు దాటినా హామీలను విస్మరించిందని బోనగిరి రాజేష్ మండిపడ్డారు.డిగ్రీలు చేతపట్టుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది యువతకు ఇప్పటివరకు ఒక్క పూర్తిస్థాయి జనరల్ నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. గ్రూప్స్, డీఎస్సీ, ఎఫ్‌బీఓ, జీపీఓ లాంటి పోస్టులతో పాటు డిగ్రీ అర్హత ఉన్న ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఉద్యోగం వస్తుందనే ఆశతో అప్పులు చేసి కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న యువత నుంచి వేల రూపాయల అప్లికేషన్ ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వం మరింత భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికలు వస్తేనే నిరుద్యోగులు గుర్తుకు వస్తారా అని ప్రశ్నించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల లోపే రాష్ట్రంలోని అన్ని శాఖల్లోని ఖాళీలను ప్రకటించి, స్పష్టమైన భర్తీ షెడ్యూల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిగ్రీ అర్హతతో ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి, ఫీజులు తగ్గించి నిరుద్యోగులకు భరోసా కల్పించాలన్నారు.

న్యాయానికి దూరమైన పేదలకు ఉచిత న్యాయమే మా లక్ష్యం - జస్టిస్ పంచాక్షరి

- మొగుళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ న్యాయసేవల దినోత్సవం – విద్యార్థులకు చట్టాలపై అవగాహన....



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: సమాజంలో ఆర్థికంగా వెనుకబడి, న్యాయాన్ని పొందలేని నిస్సహాయులకు ఉచితంగా, సమర్థవంతంగా, సత్వర న్యాయాన్ని అందించడమే న్యాయసేవాధికార సంస్థల ముఖ్య ఉద్దేశ్యమని తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి. హెచ్. పంచాక్షరి అన్నారు.జతీయ న్యాయసేవల దినోత్సవం మరియు సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొగుళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, చిన్నపిల్లలు, వయోవృద్ధులు న్యాయ సహాయం పొందడానికి పూర్తి అర్హులని, వారికి తోడ్పాటు అందించడం న్యాయసేవల చట్టం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు.చిన్న పిల్లలకు సంపూర్ణ రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర న్యాయసేవా సంస్థలు రూపొందించాయన్నారు. చిన్నారులపై జరిగే పోక్సో ఘటనలు పూర్తిగా నిర్మూలన జరగాలని, నేటి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి పిల్లలను కాపాడుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు అరికట్టాలని, ప్రతి ఒక్కరూ ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి తాడూరి మహతి వైష్ణవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల, సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, మొగుళ్లపల్లి ఎస్సై ఎం. సురేష్, ఎంఈవో కుమారస్వామి, ఇన్‌చార్జ్ హెడ్ మాస్టర్ వెంకన్న, ఎంజేపీ స్కూల్ ఇన్‌చార్జ్ విజయ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్లు మంగళపల్లి శ్రీనివాస్, తిరుపతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పద్మశాలి కుల బాంధ వులకు ఆహ్వానం



శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండల కేంద్రం చేనేత సహకార సంఘంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస సామూహిక వనభో జన కార్యక్రమం పోస్టర్ విడుదల చేశారు తేదీ 29/11/2026 ఆదివారం రోజున ఉదయం 8 గంట లకు పూజా కార్యక్రమం ప్రారంభం గణపతి పూజ పుణ్యవచనం నవగ్రహ పూజ మార్కండేయ పూజ గాయత్రి పూజ హోమం భద్రావతి భావన ఋషి స్వామి పూజ దాత్రి నారాయణ పూజ శివాభిషేకం జరుగును ఎర్రగట్టు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయప్రాంగణం కిడ్స్ కాలేజ్ ఎదురుగా హసన్పర్తిరోడ్ నందు కార్యక్రమాలు జరుగును అనంతరం వచ్చిన కుల బాంధవులందరికీ భోజన వసతి ఉంటుంది తెలం గాణ ప్రాంత పద్మశాలి సంఘం మాట్లాడుతూ మండలంలోని కుల బాంధవులు అందరూ సకాలంలో అత్యధిక సంఖ్యలో పిల్లపాపలతో కుటుంబ సభ్యులతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మండల అధ్య క్షుడు వంగర సాంబయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒడ్డా ల నరేందర్ రాష్ట్ర కార్యదర్శి వెంగళ వేణుగోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి రమేష్ నేతన్న టీవీ సీఈవో పులికంటి రాజేందర్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భాసని ప్రకాష్ పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ మచ్చ గిరి స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి చిందం రవి దిడ్డి ప్రభాకర్ తుమ్మ ప్రభా కర్ పాల్గొన్నారు

ఆదర్శ పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు



- ఆటల పోటీలు ప్రారంభోత్సవం చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి

కేసముద్రం, నేటిధాత్రి: బాలల దినోత్సవం. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా పాటల పోటీలు ప్రారంభం అనంతరం ముఖ్య అతిథులు ఎంఈఓ మాట్లాడుతూ,పిల్లలంటే ఆయనకు ఎంతో ప్రేమ. అందుకే పిల్లలందరూ ఆయనను చాచా నెహ్రూగా ఆప్యాయంగా పిలుచుకునేవారు.చదువుతో పాటు ఆటలు కూడా మన జీవితంలో ఎంతో ముఖ్యమైనవి. ఆటలు మనకు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను నేర్పిస్తాయి.గుర్తుంచుకోండి విద్యార్థులారా,గెలుపు అనేది మన ప్రతిభకు గుర్తింపు.ఓటమి అనేది మనకు ఒక కొత్త పాఠం.పోటీలో పాల్గొనడం అనేది మొదటి విజయం.గెలిచినప్పుడు గర్వపడకూడదు, ఓడినప్పుడు నిరాశ చెందకూడదు.తోటి విద్యార్థులను గౌరవిస్తూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి.మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మీరు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.ఈ సందర్భంగా మన ముఖ్య అతిథి యాదగిరి, ప్రిన్సిపాల్ పరిమి నవీన్, స్థానిక సర్పంచ్ సుజాత రామచంద్రన్, వార్డు సభ్యుడు పిచ్చయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యార్థుల సంతోషం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం. ఉపాధ్యాయులు మద్దినేని వీరబాబు, యాకయ్య సోమయ్య విజయ కుమారి, హెల్త్ కేర్ ప్రవళిక కంప్యూటర్ ఆపరేటర్ రమ్య, రేణుక అరుణ రమేష్, చంద్రమోహన్, చంద్రశేఖర్ దుర్గాప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

మందమర్రి ఏరియాలో నేటి నుంచి సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:



మందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి సంబంధించి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు నేటి నుంచి 13వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ పోటీలను బుధవారం రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలు రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియం, సింగరేణి హైస్కూల్ మైదానంతో పాటు మందమర్రిలో కూడా నిర్వహించనున్నారు. సింగరేణి సంస్థకు చెందిన అన్ని ఏరియాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొననున్నారు. క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడనున్నాయి.


ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన స్పందించని అధికారులు



ముత్తారం, నేటిధాత్రి: ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులకు రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆరోపించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాల్వపల్లి కి వెళ్లే రహదారి కబ్జాట్ గురవుతుందని సరిహద్దులు ఏర్పాటు చేయాలని ,

గ్రామ స్మశాన వాటిక భూమిని ఆక్రమించుకుంటున్నారని దాని చుట్టూ సరిహద్దులు ఏర్పాటు చేయాలని అలాగే గ్రామ శివారులో ఉన్న సర్వేనెంబర్ 402 లో 61 ఎకరాల సీలింగ్ భూమి ఉండగా దాన్ని నిషేధిత జాబితాలో చేర్చి ప్రస్తుత ఉన్న కలెక్టర్ 30 ఎకరాలు నిషేధిత జాబితా నుంచి తొలగించి పట్టా చేసుకుని వెసులుబాటు కల్పించారని అది ఎలా చేశారని ప్రశ్నించారు ఇదే విషయం పై సిలింగ్ భూమిని 61ఎకరాలను నిషేధిత జాబితాలో ఉంచి సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలని అట్టి భూమిలో వివో బిల్డింగ్ మరియు అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణానికి కేటాయించాలని ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ మరియు సర్పంచ్ ఎన్నిసార్లు ప్రజావాణిలో దరఖాస్తు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఆమె తెలిపారు ఒక మహిళ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ప్రజావాణిలో దరఖాస్తు చేస్తే పట్టించుకోని అధికారులు సామాన్యుల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు

బిఆర్ఎస్ యూత్ నాయకుడు గాజర్ల చింటూగౌడ్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్-ప్రసన్న గార్ల 2 నెలల పసిపాప అకాల మరణం చెందగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం ఇంచార్జి గండ్ర వెంకటరమణారెడ్డి ఈరోజు వారి నివాసానికి వెళ్ళి చింటూ గౌడ్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు అదేవిదంగా బుద్దారం గ్రామంలో కీ. శే.కతేరశాల లింగయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారివెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి,పరుశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు హఫీజ్,నాయకులుపిన్నింటి మణిదీప్ రావు, మామిండ్ల సాంబయ్య యాదవ్, మార్క సాయి గౌడ్, వాజిత్,అమరాజు తిరుపతి, వెంకన్న,నవీన్,సాయిరాం,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

50 వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలి



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ అధ్యక్షతన 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జాతీయ అవార్డు గ్రహీత రెండు జిల్లాల ఇంచార్జ్ పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ ప్రజలకు హక్కులు రిజర్వేషన్లతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి అందరి జీవితాలలో వెలుగులు నింపి నా మహనీయులు. ఆ మహనీయుని పేరు మీద అంబేద్కర్ యువజన సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ జేబీ రాజు 1976లో స్థాపించిన అంబేద్కర్ సంఘం 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హైదరాబాదులో ఈనెల 14న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 1 గంట నుండి నిర్వహించే 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సభను విజయవంతం చేయాలన్నారు. అంబేద్కర్ సంఘము స్థాపించినప్పటి నుండి నేటి వరకు అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం దళితుల సంక్షేమం కోసం ప్రజలకు కావాల్సిన హక్కులు రిజర్వేషన్ల పరిరక్షణ కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఎన్నో ఉద్యమాలు అలాగే దళితుల నిరుపేదల మహిళలకు జరుగుతున్న సంఘటనపై స్పందిస్తూ వారికి న్యాయం జరిగే వరకు కృషిచేసిందన్నారు . హైదరాబాదులో నిర్వహించే గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి జిల్లాల మండల గ్రామాలల నుండి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మేధావులు శ్రేయోభిలాషులు అంబేద్కర్ వాదులు వివిధ కుల సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు యువతి యువకులు అందరూ కుల మతాలకు అ తీతంగా అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ వ్యవస్థాపక సభ్యులు కట్ల శంకరయ్య దూడపాక దుర్గయ్య ముప్పిడి శంకర్ రత్నం శేఖర్ ఎండి సైదులు పాషా దూడపాక శ్రీనివాస్ చిలువేరు ఉదయాకర్ పసునూటి శంకర్ చిలువేరు శంకర్ సామర్ల సంపత్ అక్కపాక సుమన్ జన్య ప్రశాంత్ జన్నె కుమార్ మంద శ్రీకాంత్ ఎస్సీ ఎస్టీ బీసీ బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

ములుగులో పెంచిన ఇంటి పన్నులు, వ్యాపారుల పన్నులను వెంటనే తగ్గించాలి



ములుగుటౌన్, నేటిధాత్రి: ములుగు జిల్లాలో ఈ రోజు భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కార్యాలయంలో ములుగు అర్బన్ అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరగబోయే 48 గంటల నిరాహారదీక్ష సన్నాహక సమావేశం మరియు కరపత్రం ఆవిష్కరించడం జరిగింది .ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ 16వ తేదీ నుండి జరగబోయే 48.గంటల నిరాహార దీక్షకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జాతీయ , రాష్ట్ర నాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని అన్నారు . ముఖ్యంగా మలుగులో పెంచిన పన్నులను వెంటనే ఉపసంహరించుకోవాలనిచేసే నిరాహార దీక్షకు ములుగులోని వర్తక వ్యాపార వాణిద్య సంస్థలతోపాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరాహార దీక్షకు మద్దతు తెలిపాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని తెలిపారు ఈ 48 గంటల నిరాహార దీక్షకు ముఖ్యంగా బీజేపీ నాయకులు అనేక మంది రాష్ట్ర నాయకులు పాల్గొని సంఘీభావం తెలుపుతారని అన్నారు .ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీరా కృష్ణవేణి నాయక్, భూక్య జవహర్ లాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు నగరపు రమేష్ , అర్బన్ ఇంచార్జ్ మద్దినేని తేజ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు జినకల క్రిష్ణాకర్ జిల్లా కోశాధికారి ఇలాంటి శెట్టి రాజ్ కుమార్ , జిల్లా మోర్చా అధ్యక్షులు మాదరి శ్రీకాంత్ ,కొర్ర సుమలత ,దండి వెంకన్న మండల అధ్యక్షులు రాయించు నాగరాజు , బై కాని మహేందర్ . కొండబోయిన వెంకటేష్, బోగిరి రాకేష్ , అజ్మీరా కిషోర్ నాయక్, లవ్వియ నవీన్ ,సీనియర్ నాయకులు ఎలుకతుర్తి శ్రీహరి గాదం కుమార్ ,హేమాద్రి , సిద్దు కటయ్య తదితరులు పాల్గొన్నారు

విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది: ఎంపీ గడ్డం వంశీకృష్ణ

జైపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ

జైపూర్, నేటిధాత్రి:



విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.మంగళవారం జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాలు,వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు ఉపాధ్యాయుల కొరతను ఉపాధ్యాయులు,విద్యార్థులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.పాఠశాలలో ప్రస్తుతం 340 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలుసుకున్న ఆయన, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు,బోధనా సిబ్బంది అందుబాటులో ఉండేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది.... ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. "విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని మా తాతగారు (కాకా) గడ్డం వెంకటస్వామి ఎప్పుడూ చెప్పేవారు. పేద, మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్యనందిస్తే వారి భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుంది" అని పేర్కొన్నారు. 340 మంది విద్యార్థులతో పాఠశాలను దిగ్విజయంగా నడుపుతున్న ఉపాధ్యాయుల కృషి, అంకితభావం అభినందనీయమన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని,తల్లిదండ్రులకు, గ్రామానికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

విద్య,వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల' నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, మధ్యాహ్న భోజనం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు 'కాకా గ్రోత్ ఫండ్'ను కూడా ప్రారంభించినట్లు వెల్లడించారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా నూతన సాంకేతికత, స్టార్టప్ ఐడియాలతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వనజారెడ్డి,ఏసీపీ వెంకటేశ్వర్, సర్పంచ్ కూన భాస్కర్,డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అంబాలా రవీందర్‌రెడ్డి, అంబాలా సంపత్‌రెడ్డి,మంతెన లక్ష్మణ్, అరిగెల శ్రీనివాస్‌గౌడ్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అండ!

ఐదేళ్ల నిరీక్షణకు తెర.. 131 మంది కార్మికులకు రూ.3 కోట్ల భవిష్య నిధి బకాయిలు

ఘనంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,కొక్కిరాల సురేఖకు సన్మానం

మంచిర్యాల, నేటిధాత్రి:



మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని అండగా నిలిచారు.

మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని నస్పూర్ విభాగానికి చెందిన 131 మంది మున్సిపల్ కార్మికులకు గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భవిష్య నిధి (పీఎఫ్), ఉద్యోగుల రాజ్య బీమా (ఈఎస్ఐ) సౌకర్యాల కల్పనకు కృషి చేశారు.ఆయన నిరంతర ప్రయత్నాల ఫలితంగా కార్మికులకు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న భవిష్య నిధి బకాయిలు అందడంతో వారి కుటుంబాల్లో ఆనందం నెలకొంది.

రూ.3 కోట్ల బకాయిలు కార్మికుల ఖాతాల్లో జమ.... గత మే 1న కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు సంబంధించిన రూ.3 కోట్ల భవిష్య నిధి బకాయిల చెక్కును ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అందజేశారు.ఆయన కృషితో అక్టోబర్ 20న 131 మంది కార్మికుల బ్యాంకు ఖాతాల్లో ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిల సొమ్ము జమైంది. దీంతో ఒక్కో కార్మికుడికి లక్ష రూపాయలకు పైగా నగదు అందింది.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ హక్కుల సొమ్ము అందడంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేకు కార్మికుల కృతజ్ఞతలు.. ఘన సన్మానం....

తమ సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు కృతజ్ఞతలు తెలిపేందుకు మున్సిపల్ కార్మికులు లక్ష్మీ రంగులరాట్నం కూడలి నుంచి భారీ ఊరేగింపుగా తరలివచ్చారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో పాటు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి భారీ పూలమాలతో ఘనంగా నన్మానించారు. ఈ నందర్భంగా కార్మికులు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్మికుల సంక్షేమం,వారి కుటుంబాల భవిష్యత్తు పట్ల ఎమ్మెల్యే చూపిన చొరవను కార్మికులు కొనియాడారు.కష్టపడి పనిచేసే శ్రామికుల సమస్యలను గుర్తించి, వారి హక్కుల సాధనకు అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల నగర పాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,మున్సిపల్ కార్మికుల గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ, కార్మిక సంఘం అధ్యక్షులు కొయ్యల వెంకటి,ఇతర ప్రజాప్రతినిధులు,మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి!

ప్రజల ప్రాణ భద్రతే ప్రథమ ప్రాధాన్యత.. అధికారులకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశం

రహదారి విస్తరణ,డివైడర్ల నిర్మాణానికి త్వరలో చర్యలు

మంచిర్యాల, నేటిధాత్రి:



రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే పటిష్టమైన చర్యలు చేపట్టాలని,ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అధికారులను ఆదేశించారు.

మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్ గుడిపేట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందిన నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.పోలీస్ శాఖ అధికారులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఆయన, సంఘటనకు సంబంధించిన వివరాలను సీఐ రవీందర్, హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో జాతీయ రహదారిపై ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రమాదాల నివారణకు పలు సూచనలు... రహదారికి ఇరువైపులా పెరిగిన పొదలను వెంటనే తొలగించాలని, వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్న పెద్ద చెట్ల తొలగింపునకు అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కల్వర్టులను వెడల్పు చేయడంతో పాటు రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని,రహదారిపై తెల్లని గుర్తులు,మెరుస్తూ కనిపించే ప్రతిబింబ గుర్తులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అవసరమైన ప్రాంతాల్లో వేగ నిరోధకాలు నిర్మించాలని సూచించారు. పెరుగుతున్న వాహనాల రద్దీ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాత మంచిర్యాల నుంచి నగర శివారు ప్రాంతాల వరకు రహదారి విస్తరణ చేపట్టడంతో పాటు మధ్యలో విభజన దారుల నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

రోడ్డుపై వాహనాల నిలుపుదలకు అడ్డుకట్ట వేయాలి... లిక్కర్ గోదాం ఎదుట లారీలు, డీసీఎం వ్యాన్లను రోడ్డుకు ఇరువైపులా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని గోదాం నిర్వాహకురాలు వాణి జయలక్ష్మికి సూచించారు.వాహనాల కోసం ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు.ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే లక్ష్యంగా రహదారి భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మేయర్ మేయర్ ధర్ని మధుకర్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షులు సల్ల మహేష్, కార్పొరేటర్లు,సంబంధిత అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చీదురాల సత్యనారాయణకు కాంగ్రెస్ నేతల నివాళి



నెక్కొండ, నేటిధాత్రి: నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీదురాల సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో విషాదం నెలకొంది. ఆయన పార్థివదేహాన్ని సందర్శించిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షుడు గరికపాటి హన్మంతరావు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, డి.విజేందర్, నేతుల సారంగం, బొల్లం బుచ్చిరాములు, తాళ్లపెల్లి భాస్కర్, పెద్దకాసు మల్లయ్య, బూర్గుపల్లి రజిని శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల చిరకాల సమస్యలు పరిష్కరించాలి



ఇండ్ల స్థలాలు,ప్రెస్ భవనానికి నిధులు మంజూరు చేయాలి

ఎంపీ వంశీకృష్ణకు జైపూర్ జర్నలిస్ట్ జేఏసీ వినతి

జైపూర్, నేటిధాత్రి: జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జైపూర్ మండలంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు,ప్రెస్ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణను జైపూర్ జర్నలిస్ట్ జేఏసీ కోరింది.మంగళవారం జైపూర్ మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ వంశీకృష్ణను... జేఏసీ చైర్మన్ దుస్స భూమన్న ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ... జైపూర్ మండలంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు.అయితే,గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న జర్నలిస్టులు వృత్తిపరమైన ఇబ్బందులతో పాటు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలిమండలంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరినీ గుర్తించి ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎంపీని కోరారు.అలాగే,జర్నలిస్టుల సమావేశాలు,విధి నిర్వహణకు ఉపయోగపడేలా జైపూర్‌లో ప్రత్యేకంగా 'ప్రెస్ భవనం' నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.?జర్నలిస్టుల విజ్ఞప్తిపై ఎంపీ వంశీకృష్ణ సానుకూలంగా స్పందించారని,సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. జైపూర్ ప్రాంత అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని,వారి సంక్షేమానికి ప్రజాప్రతినిధుల సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎంపీ పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు,జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐకి ఎమ్మార్పీఎస్ నేతల సత్కారం



నెక్కొండ, నేటిధాత్రి: నెక్కొండ పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్‌ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జె. శ్రావణ్ కుమార్‌ను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్ టీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ఈదునూరి యాకయ్య మాదిగ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు వడ్డూరి కుమార్, వార్డు సభ్యురాలు కందిక ఉమా వెంకన్న, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జంగిలి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, చౌటపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ మాసాని యాకూబ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిల్లా కనకయ్య పాల్గొన్నారు.

అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి సూపర్వైజర్ వనిత..



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో అంగన్వాడిలో పదినిమిషాల కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ ఇన్చార్జి. డిపిఓ వీరభద్రయ్య హాజరైనారు. ఈ సందర్భంగా. పిల్లల ఎదుగుదల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అందించాల్సిన ఆహార పదార్థాల గురించి వివరించారు. అలాగే అంగన్వాడి ద్వారా అందుతున్న సేవలను సద్వినియో గం చేసుకోవాలని. అంగన్వాడి కేంద్రాలు అందించే పోషక ఆహారలతోపాటు. పిల్లలకు గర్భిణీలకు ఎంతో మేలు చేకూరుతుందని. తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. ఎంపీడీవో రమేష్. ఎంపీ ఓ మీర్జా. సూపర్వైజర్ వనిత. గ్రామపంచాయతీ కార్యదర్శి పావని. గర్భిణీ మహిళలు పిల్లలు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిర్భయమైన వార్త నిజదర్పం

నేటిధాత్రి ®

22ND ANNIVERSARY

22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ ,
సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

కొడంగల్ వేదికగా తెలంగాణ సరికొత్త వికాసం



రూ.9,100 కోట్ల మొగా ప్లాన్

రూపు మారుతున్న సరిహద్దు సీమ

- పాలమూరు గడ్డపై నవశకం
- వలసల కరవు నుంచి పారిశ్రామిక వైభవానికి.
- సాగునీటి జలసిరి
- హకీంపేట ఎక్స్‌పో పెట్టుబడుల జోరు
- అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నవెనుకబడిన ప్రాంతం

మొదటి పేజీ తరువాయి

హకీంపేట 'ఇండస్ట్రియల్ ఎక్స్‌పో'

తెలంగాణ పారిశ్రామిక పటంలో సరికొత్త అధ్యాయం లిఖిస్తూ వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం హకీంపేట-పోలేపల్లి సరిహద్దుల్లోని సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో మెగా రైతు మేళా మరియు ఇండస్ట్రియల్ ఎక్స్‌పో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన మూడు రోజుల కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఈ మెగా ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ ప్రదర్శన కేవలం ఒక ఈవెంట్ మాత్రమే కాదు, వెనుకబడిన పాల మూరు, వికారాబాద్ ప్రాంతాల్లోని పారిశ్రామిక అవకాశాలను అందిపుచ్చుకోవడానికి దేశవ్యాప్త పారిశ్రామికవేత్తల చూపును ఆకర్షించే ఒక వ్యూహాత్మక వేదికగా నిలిచింది. ఈ ఎక్స్‌పోలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది పారిశ్రామికవేత్తలు, ప్రముఖ ఆర్థికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన ప్రత్యేక సమావేశం. హైదరాబాద్‌కు ఆనుకుని ఉన్న కొడంగల్ పరిసర ప్రాంతాల్లో పరి శ్రమల స్థాపనకు గల అవకాశాలపై ఈ సదస్సులో లోతుగా చర్చించారు.స్థానిక వనరులను వాడుకుంటూ ఎంఎస్ఎంఈ (ఎంఎస్ఎంఈ)లు, అగ్రో-బేస్డ్ పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఎలా ప్రోత్సహించాలనే దానిపై పారిశ్రామిక దిగ్గజాలు తమ ప్రణాళికలను సీఎం ముందుంచారు. పారిశ్రామికవేత్తలతో పాటు ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సైతం ఈ వేదికపై సమావేశమై ప్రత్యామ్నాయ పారిశ్రామిక పంటల సాగుపై చర్చలు జరిపారు.ఈ మెగా పారిశ్రామిక ప్రదర్శనను హకీంపేటలోని ప్రతిష్టాత్మక యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్) ప్రాంగణంలో ఏర్పాటు చేయడం విశేషం. విద్యా హబ్ పక్కనే పారిశ్రామిక అవసరాలను అనుసంధానించడం ద్వారా భవిష్యత్తులో స్థానిక యువతకు చదువుతో పాటే ఇక్కడి పరిశ్రమల్లో ఉపాధి, నైపుణ్య శిక్షణ లభించేలా లాంగ్-టర్మ్ ప్లాన్ రూపొందించారు.హకీంపేట ఎక్స్‌పో ద్వారా పారిశ్రామికవేత్తలను ఆకర్షించడం వెనుక ప్రభుత్వం తలపెట్టిన భారీ 849.6 ఎకరాల మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రాజెక్ట్ ఉంది. దుద్యాల మండలంలోని హకీంపేట, పోలేపల్లి మరియు లగచర్ల గ్రామాలను కలుపుతూ ఈ భారీ ఇండస్ట్రియల్ పార్క్‌ను తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టీజీఐఐసీ) ప్లాన్ చేసింది. దీని పరిధిలోనే రూ. 81 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఎకో-పామ్ ఆయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన జరగనుంది.పరిశ్రమల రవాణా కష్టాలు తీర్చడానికి రూ. 5,060 కోట్ల వ్యయంతో రెండవ రేడియల్ రోడ్డు కనెక్టివిటీ పనులను కూడా ఈ పర్యటనలో భాగంగా వేగవంతం చేస్తున్నారు. కాగా దుద్యాల మండలంలోని హకీంపేట, పోలేపల్లి, లగచర్ల పరిధిలో ఏర్పాటు చేయనున్న 849.6 ఎకరాల మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌లో ప్లాట్లు దక్కించుకోవడానికి పారిశ్రామికవేత్తలు అత్యంత ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఆటోమొబైల్‌విడిభాగాలు, సిరామిక్స్, ఏఏసీ బ్రిక్స్ తయారీ, టెక్స్‌టైల్స్ మరియు స్టీల్ రీ-రోలింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గాను ప్రాథమికంగా సుమారు రూ. 2,500 కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇందుకోసం తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టీజీఐఐసీ) ప్రాథమికంగా రూ. 210 కోట్ల నిధులను రోడ్లు, విద్యుత్ మరియు నీటి సరఫరా గ్రిడ్ కోసం కేటాయించింది. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, రూ. 5,060 కోట్ల భారీ కనెక్టివిటీ రేడియల్ రోడ్డు మంజూరు కావడంతో కాలుష్య రహిత ఫార్మా ఫార్ములేషన్స్ మరియు బల్క్ డ్రగ్ ప్యాకేజింగ్ పరిశ్రమలు ఇక్కడ యూనిట్లను ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాయి. దీనిద్వారా సుమారు రూ. 1,000 కోట్ల పెట్టుబడులు రానున్నట్లు అంచనా.హకీంపేట ఇండస్ట్రియల్ఎక్స్‌పో కేవలం మూడు రోజుల ప్రదర్శన మాత్రమే కాదు. ఇది వెనుకబడిన వికారాబాద్, నారాయణపేట జిల్లాల ఆర్థిక రథాన్ని పరుగులు పెట్టించే సరికొత్త ఇంజిన్. గతంలో పెట్టుబడులన్నీ హైదరాబాద్ ఐటీ కారిడార్‌కే పరిమితం కాగా, ఇప్పుడు గ్రామీణ హార్ట్‌ల్యాండ్ వైపు పరిశ్రమలనుమళ్లించేందుకు ప్రభుత్వం గట్టి ప్రయత్నమే చేస్తోంది. లగచర్ల, హకీంపేట భూసేకరణ ప్రక్రియ లో రైతులను భాగస్వాములను చేస్తూ, స్థానికులకు ఉద్యోగాల శాతాన్ని పెంచినప్పుడే ఈ పారిశ్రామిక ప్రయత్నం సంపూర్ణ విజయం సాధిస్తుంది.

రెండో రేడియల్ రోడ్డు

ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే కేవలం ఒక రహదారి మాత్రమే కాదు, ఇది హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును (ఓఆర్ఆర్) ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డుతో (ఆర్ఆర్ఆర్) అనుసంధానించే అత్యంతకీలకమైన లింక్.ఈ రోడ్డు హైదరాబాద్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 17 సమీపంలోని బుద్వేల్ / కొత్వాల్ గూడ వద్ద ప్రారంభమై.. వికారాబాద్, నారాయణపేట జిల్లాల సరిహద్దుల్లోని కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం వద్ద జాతీయ రహదారి 167ఎన్? (ఎన్‌హెచ్-167ఎన్) తో ముగుస్తుంది. రోడ్డు పొడవు 81.15 కిలోమీటర్లు కాగా 75 మీటర్ల రైట్-ఆఫ్-వేతో 4 లేన్ల కారిడార్‌గా దీనిని రూపొందిస్తున్నారు. ఈ రహదారి మధ్యలో భవిష్యత్తులో మెట్రో రైల్ కారిడార్ విస్తరణకు వీలుగా తగినంత స్థలాన్ని వదిలేలా డిజైన్ చేయడం దీని ప్రత్యేకత. ఈ రెండవ రేడియల్ రోడ్డు నిర్మాణంతో రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట జిల్లాల ఆర్థిక రథం పరుగులు పెట్ట నుంది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ బెల్ట్ మరియు షాబాద్, చందన్‌వెల్లి పారిశ్రామిక జోన్లను ఈ రోడ్డు నేరుగా కలుపుతుంది. దీనివల్ల వస్తు రవాణా నగరంలోకి రాకుండానే నేరుగా ఓఆర్ఆర్‌కు చేరుకుంటుంది. ఇప్పటివరకు సరైన రవాణా వసతులు లేని షాబాద్, చేవెళ్ల, పరిగి, కోస్గి, కొడంగల్ వంటి ప్రాంతాలకు ఇది ప్రధాన రవాణా జీవనాడిగా మారుతుంది.ఈ కారిడార్ వెంట శాటిలైట్ టౌన్‌షిప్‌లు, లాజిస్టిక్ పార్కులు రాబోతుండటంతో ఈ రూట్‌లోని భూములకు భారీగా డిమాండ్ పెరగనుంది. హైదరాబాద్ నుంచి కర్ణాటక సరిహద్దుల వైపు వెళ్లే భారీ వాహనాలకు ఈ రహదారి ఒక ప్రత్యామ్నాయ ఎక్స్‌ప్రెస్‌వేగా ఉపయోగపడుతుంది.కొడంగల్ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ రెండవ రేడియల్ రోడ్డు ఒక వెన్నెముక లాంటిది. 18 నెలల గడువులోగా దీనిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పశ్చిమ ప్రాంత మెట్ట భూములను సస్యశ్యామలం చేయడమేలక్ష్యంగా ప్రతిపాదించిన మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం (ఎంఎన్‌కేఎల్‌ఐఎస్) ప్రస్తుతం దక్షిణ తెలంగాణలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన సాగునీటి ప్రాజెక్టుగా నిలిచింది. కరవు పీడిత ప్రాంతాలైన మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలోని1.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు వందలాది గ్రామాలకు తాగునీరు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీ సుకెళ్తోంది.కృష్ణా నది మిగులు జలాలను రాజీవ్ భీమా ప్రాజెక్ట్ లింక్ (భూత్పూర్ రిజర్వాయర్) నుంచి తరలించి, సముద్ర మట్టానికి అత్యంత ఎత్తులో ఉండే కొడంగల్, నారాయణపేట మెట్ట ప్రాంతాలకు నీటిని లిఫ్ట్ చేయడం ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన ఇంజనీరింగ్ సవాలు.ఈ భారీ ఎత్తిపోతల ప్రక్రియను మొత్తం 4 భారీ వర్టికల్ ఫ్రాన్సిస్ టర్బైన్ పంపుల ద్వారా నిర్వహిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సుమారు 7 చోట్ల బ్యాలెన్సింగ్ రిజర్వా యర్లను ఏర్పాటు చేసి,మక్తల్, నారాయణపేట, ధన్వాడ, దామరగిద్ద, ఉట్కూరు, కోస్గి, మద్దూర్, బమ్మరాస్ పేట మండలాల్లో లక్ష ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పిస్తారు. దశాబ్దాలుగా సాగునీరు లేక వలసల బాట పట్టిన నారాయణపేట, కొడంగల్ ప్రాంతాల రైతులకు మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ఒక సంజీవని లాంటిది. ప్రభుత్వం నిధుల కొరత లేకుండా చూస్తూ, నిర్దేశిత గడువులోగా కాలువల నిర్మాణాన్ని పూర్తి చేసినప్పుడే పాలమూరు గడ్డపై కృష్ణమ్మ జలసిరి నిజరూపం దాల్చుతుంది.

విద్య, సాంఘిక రంగాలు

ఒక ప్రాంతం పారిశ్రామికంగా, ఆర్థికంగా ఎంత ఎదిగినా.. అక్కడ శాశ్వత మార్పు రావాలంటే విద్యా, సామాజిక రంగాలు బలోపేతం కావాలి. దశాబ్దాలుగా వెనుకబాటుతనానికి, వలసల క ష్టాలకు గురైన వికారాబాద్, నారాయణపేట జిల్లాల రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం కొ డంగల్ నియోజకవర్గ పరిధిలో విద్య మరియు సాంఘిక రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ భారీ మౌలిక వసతుల విప్లవానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షిస్తుండటంతో ఈ సామాజిక ప్రణాళికపై రాష్ట్రవ్యాప్తం గా ఆసక్తి నెలకొంది.ఈ సామాజిక విప్లవంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన మైలురాయి దుద్యాల మండలం హకీంపేట-పోలేపల్లి పరిధిలో రూపుదిద్దుకుంటున్న యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్.సుమారు 250 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటవుతున్న ఈ మెగా క్యాంపస్ ఒకే చోట అంతర్జాతీయ స్థాయి విద్యా వసతులను గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి తెస్తోంది. ఈ హబ్‌లో భాగంగా ఇంజనీరింగ్ కాలేజ్, మెడికల్ కాలేజ్, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ మరియు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మోడల్ స్కూళ్లను ఒకే గొడుగు కిందికి తెస్తున్నారు. హకీంపేట లో జరిగిన ఇండస్ట్రియల్ ఎక్స్‌పో మరియు ప్రతిపాదిత 849.6 ఎకరాల మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌కు ఈ విద్యా హబ్‌ను అనుసంధానించారు. దీనివల్ల విద్యార్థులకు చదువు పూర్తవ్వగానే స్థానిక పరిశ్రమల్లోనే ఉపాధి, అప్రెంటిస్‌షిప్ లభించేలా ప్రణాళిక చేశారు. లగచర్ల-హకీంపేట కారిడార్ పరిధిలోనే 440 పడకల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఇది అందుబాటులోకి వస్తే కొడంగల్, పరిగి, నారాయణ పేట, మక్తల్ పరిధిలోని లక్షలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా లభిస్తుంది.రోడ్లు, పరిశ్రమలు ఒక ప్రాంతానికి తాత్కాలిక సిరిని ఇస్తే, విద్య మరియు ఆరోగ్య రంగాలు ఆ ప్రాంత భవిష్యత్తు తరాల రాతను మారుస్తాయి. కొడంగల్‌లో కేవలం ఫ్యాక్టరీలనే కాకుండా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్ మరియు మెగా హాస్పిటల్ వంటి సామాజిక సంస్థలను ఒకే లీగల్ కారిడార్‌గా మార్చడం ప్రభుత్వ ముందడుగుకు నిదర్శనం.

పర్యాటక-ఆధ్యాత్మిక రంగాలు

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ పరిధిలో తలపెట్టిన రూ. 9,100కోట్ల మెగా డెవలప్‌మెంట్ ప్లాన్ కేవలం పరిశ్రమలు, రోడ్లకే పరిమితం కాలేదు. ఈ ప్రాంతానికిఉన్న ప్రాచీన సంస్కృతి, ప్రకృతి సంపద మరియు ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు పర్యాటక, ఆధ్యాత్మిక రంగాల పునరుద్ధరణకు ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. పశ్చిమ తెలంగాణ సరిహద్దుల్లో సరికొత్త ఈకో-టూరిజం మరియు టెంపుల్ టూరిజం కారిడార్‌ను నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.మద్దూర్ మండలం కొడంగల్ రీజియన్‌లోఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్ర బిందువుగా మారబోతోంది. ఇక్కడి చారిత్రక ఆలయాలను పర్యాటక సర్క్యూట్‌గా మార్చేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది.మద్దూరులో శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీఉజ్జలమ్మ ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం నత్రాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించారు.మద్దూర్ పరిసరాల్లోని కొండలపై వెలిసిన వీరభద్రస్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆలయాలకు వెళ్లేందుకు ఘాట్ రోడ్లు, మెట్ల మార్గాలను ఆధునీకరిస్తు న్నారు.కొడంగల్ - మద్దూర్ - నారాయణపేటల గుండా వెళ్లే భక్తుల కోసం ఈ ఆలయాలన్నింటినీ కలుపుతూ ప్రత్యేక రోడ్డు కనెక్టివిటీని ఏర్పాటు చేస్తున్నారు.వికారాబాద్ జిల్లా అనగానే అందరికీ గుర్తొచ్చేది దట్టమైన అడవులు,మూసీ నది జన్మస్థానమైన అనంతగిరి కొండలు. ఈ పర్యాటక ప్రవాహాన్ని కొడంగల్ సరిహద్దుల వరకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది.దుద్యాల, బొమ్మరాస్‌పేట మండలాల్లోని అటవీ శివార్లలో పర్యాటకుల కోసం వారాంతపు క్యాంపింగ్ సైట్లు, అడ్వెంచర్ స్పోర్ట్స్ వేదికలను ప్లాన్ చేస్తున్నారు.రూ. 5,060 కోట్లతో నిర్మిస్తున్న రెండవ రేడియల్ రోడ్డు ద్వారా హైదరాబాద్ ఐటీ కారిడార్ నుంచి పర్యాటకులు కేవలం ఒక గంటలో ఈ ప్రకఅతి రమణీయ ప్రాంతాలకు చేరుకునే వెసులుబాటు కలుగుతుంది.యాద్గిర్, రాయచూరు, కలబురగి (గుల్బర్గా) ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది భక్తులు తెలంగాణలోని ఆలయాలకు వస్తుంటారు. వికారాబాద్ - కృష్ణానూతన రైల్వే లైన్ మరియు జాతీయ రహదారుల విస్తరణతో ఈ అంతర్రాష్ట్ర ఆధ్యాత్మిక పర్యాటకం మరింత పుంజుకోనుంది. కొడంగల్‌ను ఒక పారిశ్రామిక హబ్‌గా మారుస్తున్న తరుణంలోనే,ఇక్కడి పర్యాటక, ఆధ్యాత్మిక రంగాలను కూడా సమాంతరంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ సమతుల్య వ్యూహానికి నిదర్శనం. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్ మరియు పారిశ్రామికీకరణ వల్ల ఈ ప్రాంత సహజ సిద్ధమైన పర్యాటక పచ్చదనం దెబ్బతినకుండా గ్రీన్ టూరిజం విధానాలను అమలు చేయాల్సి ఉంటుంది.

TQRCG
మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

440 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

పర్యాటక-ఆధ్యాత్మిక రంగం



మద్దూర్, అనంతగిరి ప్రాంతాలకు కొత్త ఊపు



Kodangal: The Epicenter of Telangana's New Development

A Mega Plan Worth 9,100 Crore

Education and Social Sectors

Regardless of the extent of industrial or economic growth in a region, lasting change can only be achieved by strengthening the education and social sectors. To transform the landscape of the Vikarabad and Narayanpet districts—areas that have long suffered from backwardness and the hardships caused by outward migration—the government has initiated a massive infrastructure revolution within the Kodangal constituency, placing the highest priority on education and social development. With Chief Minister Enumula Revanth Reddy personally overseeing the progress of these projects, this social initiative has garnered significant interest across the state. A landmark achievement in this social transformation is the 'Young India Education Hub,' currently taking shape in the Hakimpet-Polepalli area of Dudyala mandal. Spanning approximately 250 acres, this mega-campus brings international-standard educational facilities within reach of rural students. The hub integrates an engineering college, a medical college, a skill development university, and model schools—all built to international standards—under one umbrella. Furthermore, this education hub is strategically linked to the industrial ecosystem, including the industrial expo held in Hakimpet and a proposed 849.6-acre multi-purpose industrial park. This initiative is designed to ensure that students, upon completing their education, can secure employment or apprenticeship opportunities within local industries. Construction of a 440-bed super-specialty hospital and a medical college is progressing rapidly within the Lagacharla-Hakeempet corridor. Once operational, this facility will provide free, corporate-standard medical care to hundreds of thousands of poor and middle-class families across the Kodangal, Parigi, Narayanpet, and Makthal regions. While roads and industries may bring temporary prosperity to an area, the sectors of education and healthcare have the power to transform the destiny of future generations. The government's proactive approach is evident in its decision to integrate not just factories, but also social infrastructure—such as the 'Young India Education Hub' and a mega-hospital—into a single, unified corridor in Kodangal.

Tourism and Spiritual Sectors

The Rs. 9,100 crore mega-development plan initiated by Chief Minister Enumula Revanth Reddy for the Kodangal constituency is not limited to industries and roads alone. The government has allocated substantial funds to revitalize the tourism and spiritual sectors, aiming to showcase the region's ancient culture, natural wealth, and spiritual grandeur to the world. Efforts are underway to establish a new eco-tourism and temple-tourism corridor along the borders of western Telangana. The Maddur mandal, within the Kodangal region, is set to become a focal point for spiritual tourism; a master plan has been prepared to integrate the local historical temples into a tourism circuit. Special funds have been earmarked for the development of the centuries-old Sri Ujjalamma Temple in Maddur, as well as for the construction of lodging facilities (satras) for devotees. Furthermore, ghat roads and stairways leading to the Veerabhadra Swamy and Lakshmi Narasimha Swamy temples—situated on the hills surrounding Maddur—are being modernized. A dedicated road network is also being developed to connect these temples, catering to devotees traveling through the Kodangal–Maddur–Narayanpet route. When one thinks of Vikarabad district, what immediately comes to mind are its dense forests and the Ananthagiri Hills, the birthplace of the Musi River. The government intends to extend the flow of tourism up to the borders of Kodangal. Plans are underway to establish weekend camping sites and adventure sports venues on the fringes of forests in the Dudyala and Bommaraspet mandals. With the construction of the second radial road—a project costing ¹ 5,060 crore—tourists will be able to travel from Hyderabad's IT corridor to these picturesque, natural locations in just one hour. Every day, hundreds of devotees from the regions of Yadgir, Raichur, and Kalaburagi (Gulbarga) travel to visit temples in Telangana; this inter-state spiritual tourism is set to gain further momentum with the development of the new Vikarabad–Krishna railway line and the expansion of national highways. The government's decision to develop the tourism and spiritual sectors in parallel with the transformation of Kodangal into an industrial hub reflects a balanced strategic approach. As the region undergoes industrialization—including the development of the Lagacharla Industrial Corridor—it will be essential to implement 'green tourism' policies to ensure that the area's natural, verdant landscape remains preserved.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999